విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

గురువారం 23 నవంబర్ 2023 | 8పేజీలు

ఓటింగ్ యంత్రాలపై అవగాహన : కలెక్టర్

విశాలాంధ్ర - తిరుపతి: ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు డిసెంబర్ 1 నుండి ఓటింగ్ యంత్రాలపై ప్రజలకు అవగాహన కల్పించనున్నామని జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణా రెడ్డి తెలిపారు. బుధవారం ఉదయం స్థానిక కలెక్టరేట్ లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎస్ ఎస్ ఆర్ -2024పై జిల్లా కలెక్టర్ 14 వ రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ వివరిస్తూ జిల్లాలోని 7 నియోజకవర్గాలలో మెబైల్ వాహనాల ద్వారా జిల్లాకు చేరిన ఎం-3 ఓటింగ్ యంత్రాలపై అవగాహన కల్పించనున్నామని తెలిపారు. అలాగే కలెక్టర్ కార్యాలయం , తిరుపతి నగరపాలక సంస్థ , ఆర్ డి ఓ కార్యాలయం, తిరుపతి లలో మూడు చోట్ల అందుబాటులో ఉంటాయని, ఓటింగ్ విధానం తెలియదు అన్న ప్రశ్న తలెత్తకుండా అవగాహన కల్పించడం, అనుమానాలు నివృత్తి చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ఎస్ ఎస్ అర్ - 2024 సర్వేలో అందిన ధరఖాస్తులకు సంబంధించి 3,25,565 గాను 2,26,546 పూర్తిస్థాయిలో పరిష్కరించడం జరిగిందని 20 శాతం వరకు వున్న పెండిగ్ దరఖాస్తులు మరో 10 రోజుల్లో పూర్తిచేయనున్నామని తెలిపారు. జిల్లాలో ఫోటో సిమిలర్ 817, డేమోగ్రఫికల్ 6259 ఓటర్లు వున్నట్లు డి-డుప్లికేట్ సాఫ్ట్ వేర్ సూచించిన మేరకు క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టామని తెలిపారు. సెక్టోరల్ అధికారులగా 310 మందిని నియమించామని, పిర్యాదులు అందిన క్రిటికల్ , పర్నలబుల్ పోలింగ్ కేంద్రాలపై పరిశీలన చేపట్టి నిర్ణయించడం జరుగుతుందని వివరించారు. అన్ని వివరాలతో గుర్తించిన మరణించిన ఓటర్లను జాబితానుండి త్వరగా తొలగించడానికి ఇ ఆర్ ఓ లు చర్యలు తీసుకుంటున్నారని, స్వచ్ఛమైన ఓటరు జాబితా రూపొందించడమే లక్ష్యం అని తెలిపారు. ఈ సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు నగేష్ , సుధా రెడ్డి, ఎంపి నాయుడు , జయచంద్ర, రవి, రెవెన్యూ డివిజనల్ అధికారులు నిశాంత్ రెడ్డి, కిరణ్ కుమార్ , రవిశంకర్ రెడ్డి , చంద్రముని, స్పెషల్ డిప్యూటి కలెక్టర్లు కోదండరామిరెడ్డి, శ్రీనివాసులు , మునిసిపల్ కార్పోరేషన్ డిసి చంద్రమౌళీశ్వర రెడ్డి , ఎన్నికల సెక్షన్ సూపరిటెండెంట్ చంద్రశేఖర్ , సిబ్బంది పాల్గొన్నారు.

తిరుపతి ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు ప్రత్యేక చర్యలు

---- ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి, కమిషనర్ హరిత ----

విశాలాంధ్ర - తిరుపతి: తిరుపతి నగరంలో ట్రాఫిక్ వ్యవస్థను క్రమబద్ధీకరించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంట్టున్నామని తిరుపతి పోలీస్ జిల్లా ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి, తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత తెలిపారు. తిరుపతి ఏ.ఆర్. పోలీస్ గ్రౌండ్స్ వద్ద నున్న పోలీస్ కార్యాలయంలో బుధవారం తిరుపతిలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణపై తిరుపతి జిల్లా ఎస్పి పరమేశ్వర్ రెడ్డి, తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత, తిరుపతి ఐఐటి ప్రొఫెసర్స్, ట్రాఫిక్ పోలీసు అధికారులతో ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మె.ఎస్.సుబ్బలక్ష్మీ సర్కిల్ వద్ద ట్రాఫిక్ క్రమబద్ధీకరణపై పవర్ ప్రజెంటేషన్ ద్వారా ఐఐటి ప్రొఫెసర్ కృష్ణ ప్రపూర్ణ, అసిస్టెంట్ ప్రొఫెసర్ గౌరీలు వివరించారు. సుబ్బలక్ష్మీ సర్కిల్ వద్ద ట్రాఫిక్ సిగ్నల్స్ నలువైపులా పెట్టడం వలన వాహనాలు అధిక సంఖ్యలో ఎక్కువ సమయం నిలిచిపోయే పరిస్థులు వుండడంతో, ప్రస్థుతం మ్యాన్ ఫవర్ ద్వారానే ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించాలని నిర్ణయించడం జరిగింది. తిరుపతి నగరంలోని ప్రధానమైన ఎనిమిది ట్రాఫిక్ సర్కిల్స్ వద్ద ట్రాఫిక్ సిగ్నల్స్ సమయపాలన నిర్వహణ, సిసి కెమెరాల పర్యవేక్షణ, ఫ్రీ లెఫ్టుల నిర్వహణ, మరమ్మత్తులు, నిర్వహణ మొత్తం తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కు అప్పజెబుతూ నిర్ణయించడం జరిగింది. శ్రీనివాససేతుపై ట్రాఫిక్ పర్యవేక్షణ కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, శ్రీనివాస సేతుపై అవసరమైన ప్రదేశాల్లో స్పీడ్ బ్రేకర్లు, టర్నింగ్ పాయింట్ల వద్ద సూచిక బోర్డులు, రోడ్డుపై ప్రత్యేక పెయింట్ సూచిక గీతలు ఏర్పాటు చేయించేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని నిర్ణయించడం జరిగింది. ఈ సమావేశంలో ఎస్పి పరమేశ్వర్ రెడ్డి, కమిషనర్ హరిత , అడిషనల్ ఎస్పి కులశేఖర్ , ట్రాఫిక్ డిఎస్పి నరసప్ప, మునిసిపల్ ఇంజనీర్లు చంద్రశేఖర్, వెంకట్రామిరెడ్డి, ఏయికామ్ సంస్థ ప్రతినిధి భాలాజీ, ఆప్కాన్ సంస్థ ప్రతినిధి రంగస్వామి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్ రెడ్డి, తిరుపతి ఐఐటి ప్రొఫెసర్స్ పాల్గొన్నారు.

స్పందన అర్జీలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

: స్పెషల్ డిప్యూటీ కలెక్టర్

విశాలాంధ్ర - తిరుపతి : మండల స్థాయి జగనన్నకు చెబుదాం స్పందన అర్జీలపై ప్రత్యేక దృష్టి పెట్టి పరిష్కారం చూపాలని ప్రోటో కాల్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ భాస్కర్ నాయుడు వివిధ జిల్లా అధికారులను ఆదేశిం చారు. బుధవారం చంద్రగిరి నియోజకవర్గ పరిధిలోని మురళి కృష్ణ దేవస్థానం కళ్యాణ మండ పంలో ప్రొటో కాల్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ భాస్కర్నాయుడు

2

ప్రయాణీకులకు మెరుగైన వసతుల కల్పనే లక్ష్యం

ఆర్టీసీకి 1500 నూతన డీజిల్ బస్సులు, 1000 ఎలక్ట్రిక్ బస్సులు

ఏపీఎస్ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావ్ వెల్లడి

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు ఆర్టీసీ డిపోను ఆ సంస్థ ఎండీ ద్వారకా తిరుమలరావు బుధవారం పరిశీలించారు. ఉద్యోగులతో సమావేశం నిర్వహించారు.

2

కోడిగుడ్డు అడిగినందుకు

చిన్నారి ఒంటిపై వేడినీళ్లు

7వ పేజీలో

రాజకీయ పార్టీల బలోపేతంకు చక్కటి వేదిక

సోషల్ మీడియా

4వ పేజీలో

అంతర్ రాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్

------ బంగారు నగలు స్వాధీనం ------

విశాలాంధ్ర- చిత్తూరు: అంతర్రాష్ట్ర దొంగల ముఠాను అరెస్ట్ చేసి 440 గ్రాముల బంగారు నగలను స్వాధీనం చేసుకున్నట్లు చిత్తూరు ఎస్పీ రిశాంత్ రెడ్డి తెలిపారు. ఎస్పీ కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి .చిత్తూర్ పట్టణంలో దొంగతనానికి పాల్పడిన తమిళ నాడు రాష్ట్రం, తిరుచ్చి కి చెందిన అంతరాష్ట్ర దొంచ్గల ముఠా సభ్యుల అరెస్టు చేసి వారి నుండి రూ. 17, 00,000/- విలువ కలిగిన 440 గ్రాముల దొంగిలించబడిన బంగారు ఆభరణాలు స్వాధీనం. చేసుకున్నట్లు వివరించారు.ఈనెల మొదటి వారంలో చిత్తూరు పట్టణం లో సింధు టవర్స్ హెూటల్ ఎదురుగా పార్క్ చేసిన కారు యొక్క అద్దం పగులకొట్టి కారులో నుంచి కీర్తన ఫైనాన్సు కంపెనీ కి చెందిన బంగారు నగలను దొంగలించిన సంఘటనపై చిత్తూర్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పేర్కొన్నారు.సదరు దొంగతనం కేసును చేదించడానికి మూడు బృందాలుగా ఏర్పడి ఆంధ్ర ప్రదేశ్, కర్ణాటక తమిళనాడు ప్రాంతాలలో ముమ్మర దర్యాప్తు చేపట్టామని, తమిళనాడు రాష్ట్రం, తిరుచి రాపల్లి లో బ్రతుకు తెరువు కోసం వచ్చి

2

అంతర్ రాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్

(మొదటి పేజీ తరువాయి) స్థిరపడిన వెస్ట్ బెంగాల్ రాష్ట్రం, ఖరగ్పూర్ కు చెందిన ఒక అంతరాష్ట్ర దొంగల ముఠా చిత్తూర్ పట్టణంలో సింధు టవర్స్ హెూటల్ ఎదురుగ పార్క్ చేసిన కారు యొక్క అద్దం పగులకొట్టి అందులో నుంచి కీర్తన ఫైనాన్సు కంపెనీ కి చెందిన 38 ప్యాకెట్ల బంగారు నగలను దొంగిలించుకొని వెళ్లినట్టు గుర్తించి, సదరు అంతరాష్ట్ర దొంగల ముఠా సభ్యులలో నుంచి ఇద్దరి వ్యక్తులను అరెస్టు చేయడం అయినది. దర్యాప్తులో భాగముగా సదరు అంతరాష్ట్ర దొంగల ముఠా సభ్యుల వద్ద నుంచి రూ. 17, 00, 000/- విలువ కలిగిన 440 గ్రాముల దొంగాలించబడిన బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. ఈ కేసులో తమిళనాడు చెందిన తల్లి కొడుకులైన జమున(50)హరీష్ (25) అరెస్ట్ చేశామని మిగిలిన దుండగుల కొరకు ముమ్మర గాలింపు చర్యలు కొనసాగుతున్నట్టు చెప్పారు.

ప్రయాణీకులకు మెరుగైన వసతుల కల్పనే లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి) స్థానిక డిపో సమస్యలపై చర్చించారు. ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించేందుకు సిబ్బంది కృషి చేయాలని సూచించారు. ఆనంతరం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో కొత్తగా 1500 బస్సులను కొనుగోలు చేశామన్నారు. వచ్చే ఐదు నెలల్లో పూర్తిస్థాయిలో ప్రజలకు అందుబాటులోకి తీసుకురానున్నామని వెల్లడించారు. అలాగే ప్రస్తుతం 100 ఎలక్ట్రికల్ బస్సులు ప్రజలకు అందుబాటులో ఉన్నాయని, మరికొద్ది రోజుల్లో 1000 ఎలక్ట్రికల్ బస్సులను రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు నడిపేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. బస్ స్టేషన్ల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా విధి నిర్వహణలో డ్రైవర్లు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. హైఎండ్ బస్సుల డ్రైవర్లకు ప్రత్యేక శిక్షణ ఇచ్చి ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా విలేకరులు గూడూరు డిపో నుండి చెన్నై, బెంగుళూరు సర్వీసులతోపాటు, తిరుమల సర్వీసులు రద్దు చేశారని ఋూండీ దృష్టికి తీసుకెళ్లారు. దీనికి స్పందించిన ఆయన డిమాండ్ ఉంటే సర్వీసులు రన్ చేస్తామన్నారు. ఖర్చు తగ్గించి ఆదాయం పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అనంతరం కొందరు భాదితులు పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. సంబంధిత అధికారులతో సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఆయన వెంట డిపో మేనేజర్, కార్మిక సంఘ నాయకులు పాల్గొన్నారు.

దృష్టి పెట్టాలి

(మొదటి పేజీ తరువాయి) జగనన్నకు చెబుదాం ప్రజల నుంచి స్వీకరించిన అర్జీల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రొటో కాల్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ మాట్లాడుతూ.. మండల స్థాయిలో వచ్చిన జగనన్నకు చెబుదాం , స్పం దన అర్జీలను గ్రామ, మండల స్థాయి అధికారులతో పాటు జిల్లా అధికారులు అందు బాటులో ఉండి ప్రజల సమస్యలను పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఇప్పటికే పలు మండలాలలో మండల స్థాయి జగనన్న కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నామని అధికారులు ఎలాంటి అలసత్వం లేకుండా అర్జీలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి డి ఎల్ డి ఓ సుశీలదేవి, చంద్రగిరి ఎం పి డి ఓ బాలాజీ నాయక్, చంద్రగిరి తాసిల్దార్ శిరీష ,జిల్లా విద్యా శాఖాధికారి శేఖర్,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీహరి, జిల్లా వ్యవసాయ అధికారి ప్రసాద్, సంబంధింత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

బధిర పాఠశాల విద్యార్థికి మెరుగైన వైద్యం

- విద్యార్థిని పరామర్శించిన జేఈవో శ్రీమతి సదా భార్గవి

తిరుపతి అలిపిరి సమీపంలోని టీటీడీ బధిర పాఠశాల వసతి గృహంలో మంగళవారం రాత్రి బి.చంద్ర అను విద్యార్థి పొరపాటున స్టోర్ రూంలోని టర్పెంటైన్ ఆయిల్ నోట్లో పోసుకొని ఊదుతూ నిప్పంటించే ప్రయత్నం చేశాడు. ఈ క్రమంలో మంటలు పెరగడం వల్ల ఆ అబ్బాయి అరుపులు విని పక్కనే ఆడుకుంటున్న సహ విద్యార్థులు, డిప్యూటీ వార్డన్, విజిలెన్స్ సిబ్బంది దీనిని గమనించి హుటాహుటిన రుయా ఆసుపత్రికి తీసుకెళ్లడం జరిగింది. ఈ అబ్బాయి పూర్తిగా టీటీడీ సిబ్బంది పర్యవేక్షణలో ఉన్నాడు. అతని ప్రాణానికి ఎలాంటి ప్రమాదం లేకుండా టీటీడీ తగు జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతోంది. అయితే కొన్ని ప్రసార మాధ్యమాలలో ఇతర విద్యార్థులు ఒత్తిడి చేశారని, ఆ క్రమంలోనే ఆ విద్యార్థి టర్పెంటైన్ ఆయిల్‌ను నోట్లో పోసుకొని నిప్పంటించుకున్నాడని ప్రచారం చేయడం పూర్తిగా వాస్తవ విరుద్ధం. పాఠశాలలో పెయింటింగ్ వర్క్ జరుగుతున్న క్రమంలో స్టోర్లో టర్పెంటైన్ ఆయిల్ నిల్వ ఉంచడం జరిగింది. సదరు విద్యార్థి ఈ స్టోర్ రూంలోనికి వెళ్ళి తనకు తానుగా ఈ ప్రయత్నం చేశాడు. ఘటన జరిగిన సమయంలో చుట్టుపక్కల విద్యా ర్థులు ఆడుకుంటున్నారని, సమీపంలోని డిప్యూటీ వార్డెన్ అటెండెన్స్ తీసుకుంటున్నాడని తెలియజేయడమైనది. సంఘటన జరిగిన వెంటనే సమాచారాన్ని తల్లిదండ్రులకు తెలియజేయడమేగాక సిబ్బంది వెనువెంటనే సదరు విద్యార్థిని హాస్పిటల్‌లో అడ్మిట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా టీటీడీ ఈవో శ్రీ ఎవి.ధర్మారెడ్డి ఆదేశాల మేరకు, జేఈవో శ్రీమతి సదా భార్గవి సదర విద్యార్థిని హాస్పిటల్‌లో పరామర్స%శీ%చారు. . మరింత మెరుగైన వైద్య సహాయం అందించేందుకు సదరు విద్యార్థిని వేలూరు సిఎంసికి పంపాలని అధికారులను ఆదేశించారు. అనంతరం సదరు విద్యార్థిని సిఎంసిలో అడ్మిట్ చేయడం జరిగింది. ఈ విద్యార్థి వైద్యానికి అయ్యే ఖర్చును టీటీడీనే పూర్తిగా భరిస్తోందని జేఈవో తెలిపారు.

సచివాలయ ఎనర్జీ అసిస్టెంట్ల సమస్యలపై

కార్యాచరణకు సిద్ధం కండి

గ్రామ, వార్డు సచివాలయ ఎనర్జీ ఎంప్లాయిస్ అసోసియేషన్ పిలుపు

విశాలాంధ్ర - గూడూరు : గ్రామ, వార్డు సచివాలయ ఎనర్జీ అసిస్టెంట్ల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర వ్యాప్తంగా తలపెట్టదలచిన ఆందోళనకు సిద్ధం కావాలని గ్రామ, వార్డు సచివాలయ ఎనర్జీ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రహీం పిలుపునిచ్చారు. బుధవారం గూడూరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థను తీసుకుని వచ్చి అవినీతి రహితంగా, నేరుగా, త్వరితగతిన ప్రజలకు సేవలందాలనే గొప్ప ఆశయంతో సచివాలయాలలోని 19 శాఖల ఉద్యోగులను నియమించారన్నారు. ప్రజలకు మెరుగైనటువంటి సేవలును అందించేందుకుగాను నూతన వ్యవస్థను తీసుకు వచ్చిందన్నారు. రాష్ట్ర చరిత్రలోనే ఎన్నడూలేని విధంగా ఏకకాలంలో దాదాపు లక్ష 37 వేల ఉద్యోగాలు కల్పించిందన్నారు.అయితే సచివాలయ ఉన్నతాధికారులు ఇందులో పనిచేస్తున్న 18 శాఖల ఉద్యోగుల పనితీరును పర్యవేక్షిస్తూ వారి సమస్యలను కూడా తెలుసుకుంటూ ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ఉన్నారని అయితే ఒక్క ఎనర్జీ సెక్రటరీలను విస్మరించి వారి బ్రతుకులను గాలిలో దీపాలుగా మార్చివేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అందరిలాగే సచివాల వ్యవస్థలో భాగంగా ఎనర్జీ అసిస్టెంట్ లను కూడా పనివేళలు, సెలవులు వర్తిస్తాయని, విద్యుత్ సంస్థలు బ్రిటిష్ చట్టాలను అమలు చేస్తూ బానిసలకన్నా హీనంగా పనిచేయిస్తున్నారని వారు వాపోయారు. సచివాల వ్యవస్థ ఏర్పాటు అయ్యి నాలుగేళ్లు పూర్తి చేసుకున్న నేటికి కూడా మెడికల్ లీవ్, ఈఎల్ తో పాటు సాధారణ సేవలకు కూడా అమలు కావడంలేదని నో వర్క్ నో పే అంటూ జీతాలలో కోత విధిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పగలు, రాత్రి, పండుగ, ఆదివారం అన్న తేడా లేకుండా సర్వీసు రూల్స్ ప్రకారం 24/7 పనిచేయిస్తూ మానసికంగా ఒత్తిడికి గురి చేసి ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 140 మంది సచివాలయ ఎనర్జీ సెక్రటరీల మరణానికి కారణం అవ్వడమే కాకుండా మరో 300 పైబడి అంగవైకల్యం చెందడానికి బాధ్యులయ్యారని వారన్నారు. విద్యుత్ సంస్థలు సచివాలయ ఉద్యోగుల కన్నా ఏ ఒక్క రూపాయి కూడా అదనంగా ఎనర్జీ సెక్రటరీలకు చెల్లించడం లేదని వారన్నారు.

మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకిచ్చిన హామీలను

వెంటనే అమలు చేయాలి

విశాలాంధ్ర - గూడూరు : రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ పారిశుద్ధ కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఏపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్, సిఐటియు అధ్వర్యంలో రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు బుధవారం మున్సిపల్ రాష్ట్ర కమిటీ సభ్యులు బి. గోపినాద్ ఆధ్వర్యంలో తిరుపతి జిల్లా గూడూరు పట్టణంలోని సీపీఎం కార్యాలయం నుండి ప్రదర్శనగా బయలుదేరి వివేకానంద రోడ్, ముత్యాల పేట, మీదుగా టవర్ క్లాక్ సెంటర్ కు, చేరుకొని ఆర్డిఓ ప్రాంగణంలో వంట - వార్పు కార్యక్రమాన్ని నిర్వహించారు. గూడూరు, వెంకటగిరి మున్సిపల్ పారిశుధ్య కార్మికులు, మున్సిపల్ పారిశుద్య కార్మికులు అధ్వర్యంలో వంట - వార్పు"కార్యక్రమం చేపట్టడం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గత ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను తాము అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు నెలల్లో కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మికులకు, సమాన పనికి - సమాన వేతనం, ఉద్యోగాలు పర్మినెంట్ చేస్తానన్న వాగ్దానాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. నాలుగున్నరేళ్ల గడిచిపోతున్న మూడు, నాలుగు నెలల్లో ఎన్నికలు వస్తున్నా మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు ఇచ్చిన వాగ్దానాలను తుంగ లో తొక్కారని, ఇప్పటికైనా ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు ఆదాయ పరిమితితో సంబంధం లేకుండా సంక్షేమ పథకాలు అమలు చేస్తానన్న మాట నిలబెట్టుకోవాలని కోరారు. క్లాప్ డ్రైవర్లకు జీఓఎంఎస్ నెంబర్ 7 ప్రకారం రూ. 18,500 జీతం అందించాలన్నారు. పర్మినెంట్ సిబ్బందికి సిపిఎస్ రద్దు, ఓపిఎస్, అమలు వాగ్దానానికి తూట్లు పొడిచారని, ఔట్ సోర్సింగ్ కార్మికులకు, అప్కాస్ సంస్థ నుండి తొలగించి పర్మినెంట్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇంజనీరింగ్ కార్మికులకు రిస్క్ అలవెన్స్ ఇవ్వాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని, ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వారి సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం గూడూరు ఆర్డీఓ ఏఓకి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో గూడూరు సీపీఎం సెంటర్ శాఖ కార్యదర్శి జోగి. శివకుమార్, ఏపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ సభ్యులు బి.గోపీనాథ్, గూడూరు సిఐటియు పట్టణ అధ్యక్షులు బివి. రమణయ్య, కార్యదర్శి ఎస్.సురేష్, కెవిపిఎస్ నాయకులు అడపాల ప్రసాద్, పామంజి మణి, జిల్లా కమిటీ సభ్యులు బి. పెంచల ప్రసాద్, బి.మురళి, టి.రాఘవయ్య, వెంకటగిరి సిఐటియు జిల్లా సభ్యులు వి. చెంగయ్య, ప్రసాద్, సుబ్బయ్య, బి. చంద్రయ్య, పట్టణ అధ్యక్షులు బి. రమేష్, కార్యదర్శి దారా కోటేశ్వరరావు, శ్రామిక మహిళా సంఘం అధ్యక్షు రాలు బి. ప్రభావతి, కార్యదర్శి ఎం. సంపూర్ణమ్మ, నారాయణమ్మ, సుబ్బమ్మ, ఎల్ఐసి, పోస్టల్, ఆటో, భవనం, కెవిపిఎస్, విఆర్ఏ, ఆశ, సంఘాల నాయకులు, మున్సిపల్ కార్మికులు చేపట్టిన శిబిరం వద్దకు వచ్చి వారికి సంఘీభావం తెలిపారు.

విద్యార్థులకు క్విజ్ పోటీల నిర్వహణ

విశాలాంధ్ర - గూడూరు : నవంబర్ 26న జాతీయ రాజ్యాంగ దినోత్సవం, రాష్ట్రీయ సాంఘిక శాస్త్ర దినోత్సవాలను పురస్కరించుకుని బుధవారం గూడూరు మండలం విందూరు గ్రామ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు క్విజ్ పోటీలను బాలికల జూనియర్ కళాశాలలో పౌర శాస్త్ర అధ్యాపకులు ప్రవీణ్ గురు విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా విందూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యా యులు శ్రీనివాసులు మాట్లాడుతూ రాజ్యాంగంపై అవగాహన కలిగి ఉండాలని సూచిం చారు. 26వ తేదీన క్విజ్ పోటీలలో రాణించిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేస్తామన్నారు.

శరవేగంగా తిరుపతి రూరల్ అభివృద్ధి

- రూ.60 కోట్ల నిధులతో రహదారుల అభివృద్ధికి టీటీడీ సహకారం

- ఎంపీపీ, తుడా చైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : పట్టణీకరణ దిశగా తిరుపతి రూరల్ మండలం శరవేగంగా అభివృద్ధి చెందుతోందని ఎంపీపీ, తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి అన్నారు.బుధవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో తిరుపతి రూరల్ మండలం సాధారణ సర్వసభ్య సమావేశం ఎంపీపీ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి అధ్యక్షతన సాగింది.మండలంలో మంగళం ఆర్టీవో కార్యాలయం నుంచి తిరుచానూరు రైల్వేస్టేషన్ వరకు,చెర్లోపల్లి నుంచి వకుళా మాత ఆలయం వరకు,గాంధీపురం తదితర రహదారులకు రూ. 60 కోట్ల నిధులు కేటాయించడం పట్ల టీటీడీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డికి సభ ద్వారా కృతజ్ఞతలు తెలియజేస్తూ తీర్మానం చేశారు. మూడు నెలలకు జరిగే సమావేశానికి కూడా అధికారులు,సిబ్బంది హాజరు కాకపోతే ఎలా అంటూ అసహనం వ్యక్తం చేశారు.మండల సమావేశానికి హాజరు కాని వివిధ శాఖాధికారులు,సిబ్బందికి మెమోలు జారీ చేయాలని ఎంపిడిఒ కు చెవిరెడ్డి మోహిత్ రెడ్డి సూచించారు.వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వ్యాధుల వ్యాప్తికి కారణమైన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు.క్లోరినేషన్,ఫాగింగ్ చేయించాలని ఆరోగ్య అధికారులకు సూచించారు.తద్వారా సీజనల్ వ్యాధులను నియంత్రించవచ్చని తెలియజేశారు. విద్యుత్ శాఖ అధికారులు కూడా వర్షాలు విస్తారంగా కురుస్తున్న క్రమంలో విద్యుత్ ప్రమాదాలకు అరికట్టే దిశగా అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. విద్యుత్ కోతల విషయంలో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలన్నారు.తిరుపతి రూరల్ మండలం పరిధిలో ఉండే అర్హులకు జగనన్న హౌసింగ్ పథకం కింద ఏర్పేడు సమీపంలోని షిండేపల్లి వద్ద కేటాయించిన స్థల సమస్య పరిష్కారానికి చొరవ తీసుకున్నామని తెలిపారు.అక్కడ స్థల అభి.వృద్ధి పనులకు రూ.10 లక్షల నిధులు కేటాయించామన్నారు .తొండవాడ,దుర్గసముద్రం వద్ద కేటాయించిన స్థలాల్లో లబ్ధిదారులు త్వరితగతిన నిర్మాణాలు చేపట్టేలా ఆయా పంచాయతీ సర్పంచ్ లు చొరవ తీసుకోవాలన్నారు.వేదాంతపురం నుంచి రామచంద్రాపురం వరకు రూ.3.50 కోట్ల నిధులతో 7 మీటర్ల వెడల్పుతో రహదారి నిర్మాణం చేపట్టనున్నట్లు ఆర్ అండ్ బి అధికారులు తెలిపారు.దీనిపై వేదాంతపురం సర్పంచ్ జనార్ధన్ యాదవ్ అభ్యంతరం వ్యక్తం చేశారు.రద్దీగా ఉండే రోడ్డు రోడ్లు భవనాల శాఖ వేయడాన్ని రూ.3.50 కోట్లతో నిధులు కేటాయిం చడాన్ని తప్పుబట్టారు.వాహనాల రద్దీ ఎక్కువగా ఉండటంతో అత్యధిక శాతం ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు.రోడ్డు మరింత విస్తరణ తో నిర్మాణం చేపట్టాలని కోరారు.అనంతరం రెవెన్యూ, పోలీస్,వ్యవసాయం,వెలుగు తదితర విభాగాల అధికారులతో చర్చించారు.ప్రజా ప్రతినిధుల నుంచి స్వీకరించిన వినతులను వచ్చే సమావేశంలోపు వీలైనంత త్వరగా పరిష్కరించాలని అధికారులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ, వైస్ ఎంపీపీ విడుదల మాధవ రెడ్డి, యశోద, ఎంపిడిఓ రమేష్ బాబు, తహశీల్దార్ సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

రెయిన్‌బోలో నర్సరీ దశ నుంచే

నైపుణ్యాభివృద్ధిని పెంపొందించడమే ధ్యేయం : అతావుల్లా ఖాన్

విశాలాంధ్ర - రేణిగుంట : రెయిన్బో విద్యా సంస్థలలో విద్యార్థులకు నర్సరీ దశ నుంచే నైపుణ్యాభివృద్ధిని పెంపొందించడమే ధ్యేయమని కరస్పాండెంట్ అతావుల్లాఖాన్ తెలిపారు. రెయిన్‌బో ఈ స్మార్ట్ స్కూల్లో ప్రీప్రైమరీ విద్యార్థులతో బుధవారం ఎస్.ఎల్.సి. స్టూడెంట్స్ లెడ్ కాన్ఫరెన్స్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా అతావుల్లా ఖాన్‌నర్సరీ, జూనియర్, కె.జీ మరియు సీనియర్ కె.జీ చిన్నారులు తమ తరగతి గదిలో నేర్చుకున్న వివిధ అంశాలను ప్రాజెక్టుల రూపంలో ప్రదర్శించి, సందర్శకులను ఆకట్టుకున్నారన్నారు. పాఠ్యాంశంలో భాగంగా జంగల్ థీమ్ మరియు జనతువుల జీవన విధానం ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందన్నారు. 21వ శతాబ్దంలో అవసరమైన నైపుణ్యం ను విద్యార్థులకు నేర్పించి, అనుసంధానించడం ద్వారా వారి భవిష్యత్తుకు బంగారు బాట వేయడమే తమ విద్యా సంస్థల ధ్యేయమన్నారు. నేటి చిన్నారులను రేపటి గొప్ప పౌరులుగా తీర్చి దిద్దడం లో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో ఉన్నతమైనదని ప్రశంసించారు. రెయిన్ బో విద్యా సంస్థలు అనుభవపూర్వకమైన అభ్యాసంకు ప్రత్యేకం అని, విద్యార్థుల ప్రదర్శనలు దానికి నిదర్శనం అన్నారు.

జనసేన-టీడీపీ కూటమితోనే ఏపీకి మంచి భవిష్యత్తు

విశాలాంధ్ర-తొట్టంబేడు: జనసేన-టీడీపీ కూటమితోనే ఆం ధ్రప్రదేశ్ రాష్ట్రానికి మంచి భవిష్యత్తు ఉంటుందని జనసేన నియోజకవర్గం ఇన్ ఛార్జి వినుత కోటా చెప్పారు. 'జనసేన విజయ యాత్ర-ఏపీ నీడ్స్ పవన్ కల్యాణ్' కార్యక్రమంలో భాగంగా 11వ రోజున బుధవారం ఆమె తొట్టంబేడు మండలం జ్ఞానమ్మ కండ్రిగ దళితవాడలో పర్యటించారు. స్థానికులు ఆమెకు ఘనంగా స్వాగతం పలికారు. వినుత కోటా ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. భవిష్యత్తు గ్యారంటీ పేరుతో టీడీపీ-జనసేన కూటమి ఉమ్మడి మినీ మేనిఫెస్టోను గురించి ప్రజలకు వివరిం చారు. అదేవిధంగా వైసీపీ ప్రభుత్వం చేస్తున్న అవినీతి, అక్రమాలు, దోపిడీ గురించి ప్రజల కు తెలియచేశారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో జనసేన-టీడీపీ కూటమిని ఆశీర్వదించాలని కోరారు. కాగా పెన్షన్ రాక చాలా ఇబ్బంది పడుతున్నానని సమస్య తెలి పిన ఒక వృద్ధ మహిళలకి అప్పటికప్పుడు నెలకి సరిపడా నిత్యావసర సరుకులు తెప్పించి ఇచ్చారు. గ్రామంలో తాగడానికి నీరు లేదని... ట్యాంక్ నిర్మాణం చేసినా నిరుపయోగంగా ఉందని స్థానికులు ఆమెకు పిర్యాదు చేశారు. గ్రామంలో రోడ్డు అధ్వాన స్థితిలో ఉందని... దీధి దీపాలు, డ్రైనేజీ కాలువలు లేవన్నారు. స్మశానానికి దారి కూడా లేని దయనీయ స్థితిలో ఉన్నామని ప్రజలు ఆవేదన తెలిపారు. ఈ సమస్యలన్నీ తమ ప్రభుత్వం వచ్చిన వెంటనే పరిష్కరిస్తామని వినుత ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తొట్టంబేడు మండల అధ్యక్షులు కొప్పల గోపి, ప్రధాన కార్యదర్శి పేట చంద్ర శేఖర్, శ్రీకాళహస్తి పట్టణ ఉపాధ్య క్షులు తోట గణేష్, నాయకులు పేట చిరంజీవి, రాజేష్, సురేష్, గురవయ్య, జ్యోతి రామ్, హేమంత్ ,దినేష్, ఉదయ్,జనసైనికులుమహేష్, షణ్ముగం, తులసీ రామ్ , గోపి పాల్గొన్నారు.

తాగుబోతులకు అడ్డాగా మారిన బస్సు షెల్టర్

విశాలాంధ్ర - వరదయ్యపాలెం: రోజు రోజుకు శృతి మించి పోతున్న తాగుబోతుల ప్రవర్తన వరదయ్యపాలెం మండలంలోని శ్రీ అమ్మ భగవాన్ ఏకం ఆశ్రమానికి కూత వేటు దూరంలో ఉన్న శ్రీకాళహస్తి చెన్నై ప్రధాన రహదారి సమీపంలో భక్తుల, ప్రయాణి కుల సౌకర్యార్థం ఏకం ఆశ్రమం నిర్మిం చిన బస్సు షెల్టర్‌లో మరియు పరిసర ప్రాంతాలలో మందుబాబులు మద్యం సేవించి విచ్చలవిడిగా మద్యం సీసాలను పడేస్తూ పైశాచిక ఆనందం పొందుతున్న వైనం .ఏది ఏమైనారాష్ట్ర నలుమూలల నుండి దేశంలోని ఇతర రాష్ట్రాల నుండే కాకుండా ప్రపంచ దేశాల నుండి కూడా ఈ ఆశ్రమానికి భక్తులు ,సేవకులు వస్తూ ఉంటారు అలాంటి వారికి శ్రీ అమ్మ భగ వాన్ దర్శనం కంటే ముందు ఈ మద్యం సీసా ల దర్శనం దీనికి సంకేతం. భక్తులు పవిత్రంగా భావించే ఏకం ఆశ్రమం పరిసర ప్రాం తంలో మద్యం మత్తులో మందుబాబుల ఆకృ త్యాలకు కచ్చితంగా కట్టడి చేయాల్సిందే. బహిరంగంగా మద్యం సేవించడం చట్టరీత్యా నేరమని అధికారులు మొత్తుకుంటున్నా మరోవై పు నిత్యం భక్తులు ఆశ్రమానికి దేశ విదేశాల నుండి భక్తుల రాకపో కలు జరుగుతున్న ప్రదేశంలో ఇలాంటి పనికిమాలిన పనులు చేస్తున్న పోరంబోకు ఎదవలను కట్టడి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందంటున్నా స్థానికులు.

చెవిరెడ్డి పెళ్లి కానుక పంపిణీ

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : తిరుపతి రూరల్ మండలం,సి. గొల్లపల్లి పంచాయతీ సి.గొల్లపల్లి గ్రామానికి చెందిన కాయం ఉమ,కాయం ఆనంద రెడ్డి కుమార్తె కె.ప్రసన్న,తిరుపతి రూరల్ మండలం పెరు మాళ్ళపల్లె గ్రామానికి చెందిన లేట్ పి. రాజేశ్వరి, వై. లోకనాథ రెడ్డి కుమా రుడు వై. వెంకట కృష్ణ సాగర్ లకు గురువారం పెళ్లి జరుగుతున్న సందర్భంగా ఎమ్మెల్యే చెవిరెడ్డి పెళ్లి కానుక పంపిం చారు.నూతన వధువు, వరులకు సరిపడ బంగారు తాళిబొట్టు, బాసికాలు, వెండి మెట్టెలు, పట్టు బట్టలు, తిరుమల శ్రీవారి ప్రసాదం, అమ్మవారి పసుపు, కుంకుమ, గాజులు, గ్రీటింగ్ కార్డు అందించారు.వధువు ఇంటికి ఒక మేనమామలా చెవిరెడ్డి పంపిన పెళ్లి కానుకను ఆ కుటుంబ సభ్యులు సంతోషంగా స్వీకరించారు.పెళ్లికానుక పంపిణీ చేసిన వారిలో మండల ఉపాధ్యక్షులు విడుదల మాధవ రెడ్డి, సి.గొల్లపల్లి సర్పంచ్ విడుదల రవి, వాలంటీర్లు వున్నారు.

పొరపాట్లు లేకుండా కులగణనచేపట్టాలి: బీసీవెల్ఫేర్ అధికారి

విశాలాంధ్ర - పాకాల : పాకాల మండలంలో చేపట్టనున్న కుల గణన లో ఎలాంటి అలసత్వానికి, పొరపాట్లకు తావివ్వకుండా చక్కగా చేపట్టాలని బీసీ వెల్ఫేర్ అధికారి భాస్కర్ రెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆడిటోరియంలో కులగణనపై పంచాయతీ కార్యదర్శులు , సచివాలయ సిబ్బందికి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి పది లేదా 15 సంవత్సరాలకు ఒకసారి నిర్వహించే కులగణనలో ఏ లాంటి పొరపాట్లకు తావు లేకుండా చూడాలన్నారు .ప్రతి ఇంటికి వెళ్లి 8 సంవత్సరాల పైబడ్డ ప్రతి ఒక్కరి పేరు నమోదు చేయాలని సూచించారు. ఇందులో ఉపయోగించే యాప్ పై సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రభాకర్ ,విస్తరణ అధికారిణి మాలతి ,ఏ ఎస్ ఓ కన్నయ్య మండల విద్యాశాఖ అధికారులు బాబ్జి , లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు అందుబాటులో ఉండాలి : డిఎల్‌డిఓ

విశాలాంధ్ర - బాలాయపల్లి : అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కార మార్గం చేపట్టేందుకు ప్రత్యే కమైన చర్యలు చేపట్టాలని తిరుపతి జిల్లా డిఎల్‌డిఓ వాణి రెడ్డి పేర్కొన్నారు. బుధ వారం మండల కేంద్రంలో ఉన్న స్త్రీ శక్తి భవనంలో మండల శాఖ అధికారులు, సచివాలయం సిబ్బందితో అంటు వ్యాధు లు, పారిశుధ్యం, తాగునీటిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తుఫాన్ కారణం వల్ల పల్లెల్లో పారిశుధ్యం లోపించి అంటువ్యాధులు ప్రబల కుండా పారిశుధ్య పనులు చేపట్టాలన్నారు. ప్రతి ఇంటిని సందర్శించి వారి బాగోగులు తెలుసు కోవలసిన బాధ్యత సచివాలయం పరిధిలో ఉన్న సిబ్బందిపై ఉందన్నారు. వాలంటీర్లను ఈకార్యక్రమాలకు ఉపయోగిం చుకో వాలని ఆదేశం చారు. ఇక దసలవారీగా సచివాల యం పరిధిలో ఉన్న అన్ని గ్రామాలలో డ్రైడే లాంటి కార్యక్రమాలను నిర్వహించాలని ఆదేశం చారు. ఈ కార్యక్ర మంలో ఎంపీడీఓ ప్రమీలరాణి, ఏవో వినీల్ కుమార్, మండల శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వడ్డెర్లను ఎస్టీ జాబితాలో చేర్చాలి

అలిపిరి నుంచి విజయవాడకు మహాపాదయాత్ర ప్రారంభం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: తరతరాలుగా నిరుపేదలుగా బతుకు వెళ్ల దీస్తున్న వడ్డెర కులాన్ని ఎస్టీ జాబితాలో చేర్చాలంటూ తిరుపతి వడ్డెర సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మహాపాదయాత్రకు శ్రీకారం చుట్టారు. అలిపిరి శ్రీవారి పాదాల వద్ద బుధవారం ప్రారంభమైన ఈ మహాపాదయాత్ర విజయవాడ ఇంద్రకీ లాద్రిపై వెల సిన కనకదుర్గ పాదాల వరకు నిర్వహించను న్నారు. ఈ సందర్భంగా వడ్డెర సంక్షేమ సంఘం తిరుపతి జిల్లా అధ్యక్షులు, పాదయాత్ర నిర్వా హకులు తురక అమరనాథ్ మాట్లాడుతూ...చరిత్రకు రూపం ఇచ్చిన వడ్డెర్లకు నేటికీ చరిత్రలో స్థానం లేదన్నారు. సుందర భవనాలు నిర్మించే వడ్డెర్లు నేటికీ పూరి గుడిసెలోనే జీవనం చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.బావులు చెరువులు, కాలువలు, ప్రాజెక్టులు నిర్మించి దేశాన్ని సస్యశ్యామలం చేసిన వడ్డెరలకు నేటికీ ఆకలి చావులు తప్పడం లేదన్నారు. ఈ కులం వారు నేటికీ అక్షరాస్యతా శాతం పది శాతం కన్నా తక్కువేన్నారు. ఉద్యోగిత శాతం ఒక శాతం కన్నా తక్కువన్నారు. వడ్డెర్లపై నేటికీ సామాజిక వివక్షత కొనసాగుతోం దన్నారు. రాజకీయ ప్రాధా న్యత అసలే లేదన్నారు. వడ్డెర్లను ఎస్టీ జాబితాలో చేరుస్తామని అన్ని రాజకీయ పార్టీల వారు ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటిస్తారు తప్ప... అధికారంలోకి వచ్చాక అమలు చేయడం లేదన్నారు. నేడు ఆధునిక యంత్రాలు రాకతో వడ్డెర్ల జీవనస్థితి గతులపై అధిక ప్రభావం పడిందన్నారు. స్వాతంత్ర్యానికి పూర్వం బ్రిటీషు వారితో పోరాడినందున 1871 నుంచి 1952 ఆగస్టు 31 వరకు క్రిమినల్ ట్రైబ్స్ ఆక్ట్ యాక్ట్ నందు వడ్డెరలను నేరజాతి కూలంగా ముద్రవేశారన్నారు. ఈ నేరజాతి కులం అనే ముద్ర వలన దేశానికి స్వాతంత్ర్యం వచ్చినా వడ్డెరలను భారతీయులుగా గుర్తించలేదన్నారు. 1952 ఆగస్టు 31న క్రిమినల్ ట్రైబ్ నుంచి తొలగించి(డీఎన్ టీ) వడ్డెరలను భారతీయ లుగా గుర్తించారన్నారు. 1952 నుంచి 1972 వరకు డీ నోటిఫైడ్ ట్రైబ్స్ జాబితాలో కొనసాగిన వడ్డెర్లు... 1972లో డీఎన్టీ జాబితాలో ఉన్న అనేక కులాలను ఎస్సీ, ఎస్టీ జాబితాలో చేర్చినా వడ్డెర్లను మాత్రం చేర్చలేద న్నారు. 1976లో వడ్డెర్లను ఆంధ్రలో, రాయలసీమలో బీసీ-ఏలుగాను... ఉత్తరాంధ్రలో బీసీ- బి గాను గుర్తించి... ప్రస్తుతం అదే విధంగా కులం సర్టిఫికెట్స్ జారీ చేస్తున్నారన్నారు. 1976లో కులంలోచైతన్యం లేనందున ఎస్టీ రిజర్వేషన్ సాధించలేకపోయా న్నారు. నేటికీ దేశవ్యాప్తంగా 13 రాష్ట్రాల్లో వడ్డెర్ల ఎస్టీలు గాను... నాలుగు రాష్ట్రాల్లో ఎస్టీలు గాను... ఒక రాష్ట్రంలో వీజేఎన్టీ అనే రిజర్వే షన్ లోనూ కొనసాగుతున్నా రన్నారు. కేవలం తెలుగు రాష్ట్రాల్లో మాత్రమే బీసీ రిజర్వేషన్ జాబితాలో ఉన్నారన్నారు. అందుకే తమ కులాన్ని తెలుగు రాష్ట్రాల్లో ఎస్టీ జాబితాలో చేర్చాలని తాము డిమాండు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్ర మంలో ఎస్ఎస్ మణి, కె.నరేష్, టి. సహదేవయ్య, టి.అనిల్ కుమార్, జరిపిటి కుమార్, ఉపేంద్ర, చిన్న, తమ్మిశెట్టి రమణ, కుమార్, జరిపిటి జయరామ్, పూజారి విజయ్ కుమార్, పూజారి హరినాథ్, రాజేష్, రామాంజనేయులు, లాయర్ నాగార్జున, కుంచల సుధాకర్, తురక వెంకట సుబ్బయ్య, బత్తల లక్ష్మయ్య, చంద్రయ్య, కుంచల వేణు, దేరంగుల శేఖర్, చల్లా పెంచలయ్య, చంద్రమౌళి, తిరుపతి బాలాజీ వడ్డెర సంక్షేమ సంఘం అధ్యక్షులు విడగొట్టి రమణ,,గుంజి మదన్ మోహన్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

బాగుంది బలే బాగుంది: ఎంఈఓ

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ :- భోజనం రుచి కరంగా బాగుంది ఇలానే విద్యార్థులకు భోజనం ఏర్పాటు చేయాలని రెండోవ మండల విద్యాశాఖ అధికారి ఆవుల ముని సుబ్రహ్మణ్యం అన్నారు మండలంలోని నెలవాయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం రెండోవ విద్యాశాఖ అధికారి మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. భోజన సమ యంలో విద్యార్థులతో కలిసి విజిటేబుల్ బిర్యాని భోజనం చేశా రు. భోజనం చేసిన తరువాత వంట బాగుంది భలే బాగుందని హర్షం వ్యక్తం చేశారు, 9వ తరగతి విద్యార్థుల ట్యాబ్లను పరిశీ లించారు, అనంతరం ఆయన మాట్లాడుతూ పాఠశాలలలో విద్యార్థులకు ఉచితంగా మధ్యాహ్నం పూట భోజన సదుపా యం కలిపించే ప్రభుత్వ పేద బాల బాలికలు పేదరికం కార ణంగా పాఠశాలకు వెళ్ళడం మానివేయకూడదనే ఉద్దేశంతో, రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకాన్ని ఏర్పాటు చేసింద ́న్నారు.అన్ని పని దినాలలో విద్యార్థినీ విద్యార్థులకు ఉచితంగా భోజనం పెడతారు. బాలబాలికలను ఆకలి బాధ నుంచి దూరం చేయడం, పాఠశాలలో చేరేవారి సంఖ్యను, హాజరు అ య్యేవారి సంఖ్యను పెంచడం, పిల్లల్లో సామాజిక సమ భావన పెంపొందించడం, పౌష్టికాహార లోపాన్ని తగ్గించడం, ఈ పథకం యొక్క ముఖ్య లక్ష్యాలు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు రాజశేఖర్, పురుషోత్తం ఉపాధ్యాయులు పాల్గొన్నారు

మానసిక వికాసానికి క్రీడలు దోహదం

విశాలాంధ్ర - గూడూరు : క్రీడలు మానసిక వికాసానికి ఎంతో దోహదపడతాయని జీవితంలో ఉపయోగపడే ఎన్నో విషయాలు నేర్పుతాయని విక్రమ సింహపురి యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ సుందరవల్లి తెలిపారు. గూడూరు పట్టణంలో ఇంటర్ కాలేజీ గేట్ మెన్ క్రీడా టోర్నమెంట్ పోటీలను వైస్ ఛాన్సలర్ ప్రారంభించారు. గూడూరు పట్టణంలోని ఎస్కేఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విక్రమ సింహపురి యూనివర్సిటీ ఇంటర్ కాలేజీ గేట్ మెన్స్ క్రీడా పోటీలను రెండు రోజులపాటు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ సుందరవల్లి పోటీలను ప్రారంభించారు. క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరంజరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యతో పాటు క్రీడలు కూడా ఎంతో అవసరమని మానసిక ఉల్లాసం పెరుగుతుందన్నారు. క్రీడలు ఎన్నో నేర్పుతాయని గెలుపు ఓడిపోయినప్పుడు మనోధైర్యం దెబ్బలు తగిలినప్పుడు బాధను తట్టుకోవడంతెలుస్తుందనివెల్లడించారు.క్రీడాస్ఫూర్తినాయకత్వలక్షణాలుపెరుగుతాయనివిక్రమసింహపురియూనివర్సిటీ పరిధిలో క్రీడలను ప్రోత్సహించేందుకు ఇటు వంటి పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. అనంతరం వైస్ ఛాన్స లర్ ను అధ్యాపకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్ర ́మంలో యూనివర్సిటీ రిజిస్టర్ రామచంద్రారెడ్డి, ఎస్కేఆర్ కాల శాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు, పిడి నారాయ ణరాజు, అధ్యాప కులు మల్యాద్రి, వెంకటేశ్వర్లు పలు కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

పేద ప్రజల అభ్యున్నతే జగనన్న లక్ష్యం

విశాలాంధ్ర - ఐరాల: ఐరాల మండలం ఎం.పైపల్లె సచివాల యంలో బుధవారం ఆంధ్రప్రదేశ్ కు జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమం వైస్ఎంపీపీ రోజా ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల కన్వీనర్ బుజ్జి రెడ్డి, ఎంపీడీవో నాగరాజ, సచివాలయాల కన్వీనర్ ప్రతాప్ రెడ్డి పాల్గొని ,ఈ సందర్భంగా మాట్లాడుతూ పేద ప్రజల అభ్యున్నతే జగనన్న లక్ష్యం అని, మళ్లీ జగన్మోహన్ రెడ్డి సీఎం కావడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. కార్యక్ర ́మంలో స్థానిక సర్పంచ్ జమున, పంచాయతీ కార్యదర్శి ప్రమీల, వైయస్సార్సిపి నాయకులు మునస్వామి రెడ్డి, సచివాలయ కన్వీనర్లు, గృహ సారధులు, సచివాలయ సిబ్బంది మరియు గ్రామ వాలంటీర్లు పాల్గొన్నారు.

రాజకీయ పార్టీల బలోపేతంకు చక్కటి వేదిక

సోషల్ మీడియా

- బాధ్యతగా పనిచేస్తే.. భవిష్యత్తు నాయకులుగా ఎదిగే అవకాశం

- చంద్రగిరి నియోజకవర్గ సోషల్ మీడియా ప్రతినిధుల సమావేశంలో..

తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : రాజకీయ పార్టీల బలోపేతానికి చక్కటి వేదికగా సోషల్ మీడియా ఉపయోగ పడుతుందని తుడా ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి స్పష్టం చేశారు.బుధవారం తుమ్మలగుంటలో చంద్రగిరి నియోజకవర్గ పరిధిలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ప్రతి నిధులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధిని రెండు కళ్ళుగా భావించి చంద్రగిరి ప్రజలకు బాసటగా నిలిచారన్నారు. దేశంలోనే అత్యంత ప్రజాభిమానం చూరగొంటున్న సీఎంగా జగన్ మో హన్ రెడ్డి చరిత్రలో నిలిచిపోతారని కీర్తించారు. చంద్రగిరిలో అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను.. చేసిన అభివృద్ధిని ప్రజల చెంతకు తీసుకెళ్లేందుకు సోషల్ మీడియా ప్రతినిధులు ఒక సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఇప్పటి వరకు చంద్రగిరి నియోజక వర్గంలో కూడా సోషల్ మీడియా సమర్థవంతంగా పనిచేస్తుందని, ఎన్నికలు సమీపించే క్రమంలో మరింత బలోపేతం కావాలన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా గ్రామల్లో చేసిన అభివృద్ధిని ప్రజల చెంతకు తీసుకు వెళ్లేందుకు సమాయత్తం కావాలన్నారు. ప్రతి నిత్యం ఏదో ఒకరకంగా విమర్శలతో మన సహనాన్ని పరీక్షించే వారి పట్ల సంయమనం పాటించాలని సూచించారు. ప్రతిష్టాత్మకమైన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సోషియల్ మీడియా ప్రతినిధులుగా ఉన్న వారంతా బాగా పనిచేస్తే ప్రజలతో పార్టీతో సంబంధం పెరిగి భవిష్యత్తు నాయకులుగా ఎదిగేందుకు అవకాశం ఉంటుందన్నారు.

ఎమ్మెల్యే చేసిన అభివృద్ధి ప్రజలకు తెలుసు: చంద్రగిరిలో ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి చేసిన అభివృద్ధి ప్రజలకు తెలుసన్నారు. ప్రజలను కుటుంబ సభ్యుల్లా భావించి పండుగలకు ఇచ్చే కానుకలను కూడా విమర్శించడం వారి విజ్ఞతకు వదిలేస్తున్నామన్నారు. కరోనా సమయంలో, రాయల చెరువు గండి పడిన సమయంలో ప్రాణాలు పణంగా పెట్టి, నిద్రాహారాలు మాని చేసిన సాయాన్ని కూడా తప్పు బట్టే స్థాయికి ప్రతిపక్ష పార్టీల నేతలు దిగజారు తున్నారని దుయ్యబట్టారు. చంద్రగిరిలో ఏ గ్రామానికి వెళ్ళినా రూ.2 కోట్ల మేర అభివృద్ధి పనులతో ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి మార్క్ కనిపిస్తుందని వెల్లడించారు. ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని ఎమ్మెల్యే గా బాధ్యతగా అభివృద్ధికి కృషి చేశారు. ప్రతీకార చర్యలు, విమర్శలు, అవినీతికి తావులేకుండా ప్రజా శ్రేయస్సుకు కృషి చేశారన్నారు. 95 శాతం మంది ప్రజానీకానికి ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అందుతున్నాయని వివరించారు. అభివృద్ధి చేసే వారి పట్ల విమర్శలు చేయడం.. తద్వారా ప్రజల్లో సానుభూతి సంపాదించాలనే తాపత్రయంతో ఎన్నికలకు 6 నెలల ముందు ప్రజల ముందుకు వచ్చిన ప్రతిపక్షపార్టీనాయకుని కుటుంబసభ్యులనుప్రజలుక్షుణ్ణంగాగమనిస్తున్నారన్నారు.

' మాస్ ' లోగో ఆవిష్కరణ: మోహిత్ అన్న సోషల్ మీడియా సోల్జర్స్(మాస్) పేరిట రూపొందించిన లోగోను తుడా ఛైర్మెన్ ఆవిష్కరించారు. వైఎస్ఆర్సీపీ సోషల్ మీడియా తిరుపతి జిల్లా కన్వీనర్ బాలిశెట్టి కిషోర్, కో కన్వీనర్ రాకేష్ లు ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరై మనమందరం సైనికుల్లా పనిచేయాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. 2024 ఎన్నికల్లో రాష్ట్రంలో అత్యధిక మెజారిటీతో చెవిరెడ్డి మోహిత్ రెడ్డి చంద్రగిరి నియోజకవర్గం నుంచి విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు.

శ్రీసిటీని వరించిన 'ఇండియాస్ మోస్ట్ ఇన్నోవేటివ్ సస్టైనబిలిటీ ప్రాజెక్ట్ ఆఫ్ ది ఇయర్' అవార్డు



విశాలాంధ్ర- సత్యవేడు: దేశంలోని ప్రముఖ వ్యాపార ప్రచురణ సంస్థ మరియు వ్యాపార రంగంలో లోతైన విశ్లేషణకు ప్రసిద్ధి చెందిన బిజినెస్ వరల్డ్ నిర్వహించిన సస్టైనబుల్ వరల్డ్ కాన్క్లేవ్ అవార్డ్స్ 5వ ఎడిషన్‌లో 'ఇండియాస్ మోస్ట్ ఇన్నోవేటివ్ సస్టైనబిలిటీ ప్రాజెక్ట్ ఆఫ్ ది ఇయర్' అవార్డును శ్రీసిటీ సొంతం చేసుకుంది. మంగళవారం సాయంత్రం ముంబైలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో బిజినెస్ వరల్డ్ చైర్మన్ ఎడిటర్-ఇన్-చీఫ్ డాక్టర్ అనురాగ్ బాత్రా నుండి శ్రీసిటీ ప్రెసిడెంట్ (ఆపరేషన్స్) సతీష్ కామత్ అవార్డును అందుకున్నారు.సుస్థిరత ప్రమాణాలను గుర్తించే ప్రతిష్టాత్మక వేదికైన సస్టైనబుల్ వరల్డ్ కాంక్లేవ్ అవార్డ్స్, శ్రీసిటీ చేపడుతున్న స్థిరమైన పట్టణీకరణ అభివృద్ధి చర్యలను గుర్తించింది. ఈ రంగంలో నిపుణులు, పరిశ్రమ లీడర్‌లతో కూడిన అత్యున్నత న్యాయనిర్ణేతలచే కఠినమైన మూల్యాంకన ప్రక్రియ ద్వారా ఈ అవార్డుకు విజేతలను ఎంపిక చేశారు.ఈ అవార్డు పట్ల శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి తన సందేశంలో సంతోషం వ్యక్తం చేశారు. పర్యావరణం, సమాజాన్ని ప్రభావితం చేసే వినూత్న స్థిరత్వ చర్యలను అమలు చేయడంలో శ్రీసిటీ నిబద్ధతను ఈ ప్రతిష్టా త్మక అవార్డు పునరుద్ఘాటి స్తుందన్నారు. తమ విజయంలో శ్రీసిటీ వాటాదారులు, వ్యాపారులు, స్థానిక ప్రజలు అందరి సహకారం, చురుకైన భాగస్వామ్యం ఉందన్నారు. స్థిరమైన పట్టణాభి వృద్ధి లక్ష్యాలను మరింత ముందుకు తీసుకురావడానికి శ్రీసిటీ నిరంతర కృషి కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు.పర్యావరణ నిబంధనలకు కట్టుబడి ఉండటమే కాకుండా, సాంప్రదాయ పద్ధతులకు అతీతంగా వినూత్న స్థిరత్వ చర్యలను అనుసరించడం ద్వారా శ్రీసిటీ తనకంటూ ప్రత్యేకతను చాటుకుంది. పారిశ్రామిక నగరం యొక్క స్థిరమైన పట్టణ అభివృద్ధి ప్రమాణాలు దీని నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. ప్రభావశీల కార్యక్రమాలను అమలు చేయడంలో శ్రీసిటీ సాధించిన విజయానికి ఈ అవార్డు కొలబద్దగా నిలుస్తుంది. హరిత కార్యక్రమాల నుండి వ్యర్థాల నిర్వహణ వరకు, శ్రీసిటీ చేపడుతున్న చర్యలు, గుర్తింపుతో పాటు సంస్థ అంకితభావాన్ని తెలియచేస్తాయి.

ఆంధ్రప్రదేశ్‌కు జగనన్నే ఎందుకు కావాలి

విశాలాంధ్ర - నారాయణవనం : స్థానిక మండల కేంద్రంలోని నారాయణవనం మండలం మేజర్ పంచాయతీ సచివాలయపరిధిలో "వై ఏపీ నీడ్స్ జగన్" కార్యక్రమాన్ని బుధవారం శ్రీ తుంది వినాయక కళ్యాణ మండపంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జడ్పిటిసి కోనేటి సుమన్ కుమార్ ఎంపీపీ దివాకర్ రెడ్డి పాల్గొన్నారు వారికి ప్రజలు వైస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. నారాయణవనం సచివాలయ ప్రాంగణంలో నాలుగున్నర సంవత్సరంలో జరిగిన అభివృద్ధిని చూపే డిస్ప్లేబోర్డును, గ్రామంలో వైఎస్ఆర్సిపి పార్టీ మా నమ్మకం నువ్వే జగనన్న పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు.ఆంధ్రప్రదేశ్ కి జగనన్నే ఎందుకు కావాలని...!! కార్యక్రమాన్ని నిర్వహిస్తూ జడ్పిటిసి సభ్యులు ఎంపీపీ సభ్యులు ప్రతి ఇంటికి వెళ్లి లబ్ధిదారులను పలకరించారు.రాష్ట్రంలో వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చిన ప్పటి నుంచి సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల వల్ల సామాన్యులు, పేదలు, మధ్యతరగతి వర్గాలకు కలుగుతున్న ఎన్నో ప్రయోజనాలను లబ్ధిదారులకు, ప్రజలకు వివరించడం జరిగింది. నేడు ఎగురవేసిన వైఎస్ఆర్సిపి జెండా జగనన్న అమలుచేసిన సంక్షేమానికి అజెండా అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలు తెలుసుకోవాలన్న దృక్పథంతోనే డిస్ ప్లే బోర్డులను ఆవిష్కరించడం జరిగిందన్నారు. నారాయణవనం సచివాలయం పరిధిలో ఈ నాలుగున్నర సంవత్సరంలో సంక్షేమం కోసం ప్రత్యక్ష డి బి టి మరియు పరోక్ష నాన్-డిపిటి ద్వారా ఎన్నో అభివృద్ధి పనులు నాడు నేడు పాఠశాలలు ఆసుపత్రిలు, గ్రామ సచివాలయ సముదాయము, రోడ్లు, ఇతర అభివృద్ధి పనులు గురించి క్షుణ్ణంగా వివరించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కోనేటి సుమన్ కుమార్ ఎంపీపీ దివాకర్ రెడ్డి మండల కన్వీనర్ సొరకాయలు డీసీసీ డైరెక్టర్ ఊరప్ప వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకుడు సుదర్శన్ రెడ్డి ఎంపీడీవో కృష్ణయ్య ఎమ్మార్వో ప్రమీల సచివాలయ ఇబ్బందులు వైఎస్ఆర్సిపి కార్యకర్తలు సర్పంచులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు

సంక్షేమ పథకాలు వివరించండి

విశాలాంధ్ర - నాయుడుపేట: ప్రజల్లోకి వెళ్లి వాలంటీర్లు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని నాయుడుపేట పట్టణ సచివాల యం గృహసారథుల కన్వీనర్ చదలవాడ కుమార్ కోరారు. బుధవారం ఎల్ ఏ సాగరం సచివాలయంలో అభివృద్ధి సంక్షేమ పథకాల పట్టికను ఆవిష్క రించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న ముఖ్యమంత్రిగా మళ్లీ ఎందుకు కావాలి అనే కార్యక్రమం కింద వాలంటీర్లకు ఇప్పటికే శిక్షణ ఇవ్వడం జరిగింది.వాలం టీర్లు తమకు ఇచ్చిన ఇళ్ల వద్దకు వెళ్లి వారికి అందుతున్న సంక్షేమ పథకాలను తమ పరిధిలో జరిగిన అభివృద్ధి పథకాలను వివరించాల్సి ఉంటుందన్నారు. పథకాలు అందని కుటుంబాలకు ఎందువల్ల వారికి అందలేదు అన్న విషయాలను కూడా ఆ కుటుంబ సభ్యులకు తెలియజేయాల్సి ఉంటుందన్నారు. అలాగే అర్హులైన వారు ఉంటే వారిని సంక్షేమ పథకాల కోసం ఉన్నతాధికారులకు సిఫార్సు చేయాల్సి ఉంటుందన్నారు. విధులు సక్రమంగా నిర్వహించని వాలంటీర్లపై అధికారులు క్రమశిక్షణ చర్యలు కూడా తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ కాలాగంధ సుమా సచివాలయ అడ్మిన్ సచివాలయ సిబ్బంది స్థానిక వైసిపి యువ నాయకులు కాలగంధ సునీల్,సాదు మోహన్ తదితరులు పాల్గొన్నారు.

రజక విద్యార్థి పై దాడి అమానుషం

-ఏపీ రజక కులవృత్తుల సమాఖ్య

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: తిరుపతిలో టీటీడీ బధిర పాఠశాలలో తొమ్మిదవ తరగతి చదువు తున్న వడమాలపేట రజక కాలనీకి చెందిన దాము కుమారుడు చందు అనే రజక విద్యార్థి పై సహచర విద్యార్థులు నిప్పంటించడం దారుణ మని ఏపీ రజక కులవృత్తుల సమాఖ్య పట్టణ అధ్యక్షులు సంజాకుల మురళీకృష్ణ ఆవేదన వ్యక్తంచేశారు. మాటలు రాని చందుపై కెమికల్ ఆయిల్ పోసి నిప్పు పెట్టారన్నారు. దాడి చేసిన వారిపై చట్ట పరంగా కఠినంగా శిక్ష విధించాలని ఆయన డిమాండు చేశారు. శ్రీకాళ హస్తిలోని భరద్వాజతీర్థంలో బుధవారం ఏపీ రజక కులవృత్తుల సమాఖ్య పట్టణ అధ్య క్షులు సంజాకుల మురళీకృష్ణ అధ్యక్షతన రజకుల సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ...చందుపై దాడి జరిగినపుడు హాస్టల్ వార్డెన్ ఏమి చేస్తున్నా రని ప్రశ్నించారు. నిర్లక్ష్యం వహించిన హాస్టల్ వార్డెన్ పై చర్యలు తీసుకోవాలని డిమాండు చేశారు. బాధితుని తల్లిదండ్రులకు న్యాయం చేయాలన్నారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున నిర సన తెలుపుతామని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రజక సం ఘం నాయకులు జయ శ్యామ్, రమేష్, బాబు, డి.మురళి, దూండీ, సురేష్, సి.బాబు, లోకేష్, మునికుమార్, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో సమస్యల వెల్లువ

విశాలాంధ్ర - చంద్రగిరి: చంద్రగిరి మురళి కృష్ణ కళ్యాణ మండపం లో బుధవారము ఉద యం 10.30 గంటల నుండి ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ (ప్రోట్ కాల్) మరియు డి.యల్. డి.ఓ డి. సుశీలాదేవి తిరుపతి ఆధ్వర్యంలో జగనన్నకు చెబుదాం కార్యక్ర మం జరిగింది. సదరు కార్యక్రమానికి సం బం ధిత జిల్లా అధికారులందరూ హాజరై య్యారు. చంద్రగిరి మండలానికి సంబంధించిన ప్రజలు వారి సమస్యలను సంబం ధిత కార్యక్రమము ద్వారా వినతి పత్రాల రూపములో పరిష్కారము కొరకు సమర్పిం చి నారు. సదరు అర్జీలు విభాగముల వారిగా వచ్చిన వివరములు ఇలా వున్నాయి. పంచా యితీ రాజ్-17, హౌసింగ్ 06, అటవీ శాఖ -36, రెవెన్యూ -33, రోడ్లు మరియు భవ నాలు -1, రిజిస్ట్రేషన్ %c% స్టాంప్ 1, స్పెషల్ ఎన్ ఫోర్స్ మెంట్ -1, విపత్తుల నిర్వహణ-1, మొత్తం 96 ఫిర్యాదులు వచ్చినట్లు తాసిల్దార్ శిరీష తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థులు నూరు శాతం విజయం సాధించాలి

విశాలాంధ్ర-కోట: వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం ద్వారా నూరు శాతం ఫలితాలు సాధించేందుకు జిల్లాలోని 10 గురుకుల పాఠశాలల్లోని ఉపాధ్యాయులకు మెటీరియల్ అందజేయడం జరుగుతుందని జిల్లా ఎస్సీ గురుకుల కోఆర్డినేటర్ జయ భారతి పేర్కొ న్నారు. స్థానిక బిఆర్ అంబేద్కర్ ఎస్సీ రెసిడెన్షియల్ గురుకుల,కళాశాలలో బుధవారం విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.అనంతరం ఉపాధ్యాయులకు మెటీరియల్ అందజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలోని కోట గూడూరు వాకాడు నాయుడుపేట పుత్తూరు పిచ్చాటూరు తదితర ప్రాంతాలలోని ఎస్.సి గురుకుల పాఠశాలలోని ఉపాధ్యాయులకు ప్రత్యేక శిక్షణ ఇచ్చేందుకు మెటీరి యల్ అందజేయడం జరుగుతుందన్నారు.దీని ద్వారా వెనకబడిన విద్యార్థులను గుర్తించి ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు.తద్వారా నూరుశాతం ఫలితాలు సాధించే అవకాశం ఉందన్నారు.కాగా గురుకుల సమీపంలో మద్యం షాప్ ఏర్పాటు చేయడంపై విద్యార్థులు ఆమెకు ఫిర్యాదు చేశారు.ఇక్కడ ఏర్పాటు చేసిన షాపును వేరే ప్రాంతానికి తరలించి తమ భవిష్యత్తును కాపాడాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఏ.వెంకటేశ్వర్లు ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

నేదురుమల్లిని భారీ మెజారిటీతో గెలిపించుకోవాలి

---- వెందోటి కార్తీక్ రెడ్డి ----

విశాలాంధ్ర -బాలాయపల్లి :సంక్షేమం, అభివృద్ధిలో రాష్ట్రాన్ని ఆదర్శంగా నిలిపి నందుకే రాష్ట్రానికి సీఎం జగన్ అవసరమని అన్ని వర్గాలప్రజలు కోరుకుంటున్నారని బాలా యపల్లి ఎంపీపీ గూడూరు భాస్కర్ రెడ్డి అన్నారు.బుధవారం నిడిగల్లు సచివా లయం లో వైస్సార్సీపీ మండల అధ్యక్షులు వెందోటి కార్తీక్ రెడ్డి ఆధ్వర్యంలో మళ్లీ సీఎం జగనే ఎందుకు కావాలంటే సదస్సు నిర్వ హించారు .జగన్ వచ్చిన తర్వాత ఏ నాయకుడు చేయని విధంగా రాష్ట్రాన్ని అన్ని రంగాలలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అభివృద్ధితో ముందుకు నడిపిస్తున్నాడు. ఎన్నికలు దగ్గరికి వస్తున్న నేపథ్యంలో జగనన్నే మళ్ళీ ముఖ్యమంత్రి ఎందు కు కావాలన్న అంశంపైన వైఎస్ఆర్సిపి కార్యక ర్తలు, నాయకులు ఈ నాలుగన్నరేళ్ల పాలనలో చేసిన అభివృద్ధిని చెప్పేందుకు ప్రజల దగ్గరికి వెళ్లి సంక్షేమ పథకాలు గురించి వివరించాలని ఆయన అన్నారు . నిడిగళ్ళు సచివాలయం పరిధిలో ప్రభుత్వం నవరత్నాల పథకం కింద అమ్మఒడి, విద్యాదీవెన, వసతి దీవెన, వైఎస్సార్ ఆసరా, చేదోడు, వాహనమిత్ర, పింఛన్లు, నాడు నేడు, తదితర 33 కార్యక్రమాల ద్వారా ప్రభుత్వం ద్వారా సుమారు .పదిహేను కోట్లు రూపాయలు లబ్ది చేకూరడం జరిగింద న్నారు .2024 లో వెంకటగిరి లో నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి ని భారీ మెజారిటీ తో గెలిపించుకోవాలని .ఈ కార్యక్రమం లో సొసైటీ అధ్యక్షులు ,వెంకటరమణ రెడ్డి, ఎంపీటీసీ సురేంద్ర రెడ్డి , ఎంపీడీఓ ప్రమీల రాణి,తదితరులు ఉన్నారు.

టీడీపీ హయాంలోనే మైనార్టీల అభివృద్ధి

-బొజ్జల రిషితారెడ్డి

విశాలాంధ్ర-శ్రీకాళ హస్తి: తెలుగుదేశం హయాంలోనే మైనా ర్టీల అభివృద్ధి జరిగిం దని ఆ పార్టీ నాయకురాలు బొజ్జల రిషితారెడ్డి చెప్పారు. 'ఇంటి ంటికీ మీ బొజ్జల' కార్యక్రమంలో భాగంగా బుధ వారం ఆమె శ్రీకా ళహస్తి పురపాలక సంఘం పరిధిలోని 17వ వార్డులో పర్యటిం చారు. స్థానికులు ఆమెకు ఘనంగా స్వాగతం పలి కారు. బొజ్జల రిషితారెడ్డి ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకు న్నారు. వైసీపీ అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధా నాలను గురించి ప్రజలకు వివరించారు. ముస్లిం మైనార్టీల అభివృ ద్ధికి మా బొజ్జల కుటుంబం ఎపుడూ కట్టుబడి ఉందన్నారు. గోపాలన్న మైనారిటీల అభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించాలని ఆమె విజ్ఞప్తిచేశారు. ఈ కార్య క్రమంలో క్లస్టర్ ఇంచార్జి కంఠారమేష్, యూనిట్ ఇంచార్జిషఫీ,వినయ్, వార్డు అధ్య క్షులు చాన్ బాషా, డీవీ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

మండలంలో పలు కార్యక్రమాలలో పాల్గొన్న పులివర్తి నాని

విశాలాంధ్ర- పాకాల : చంద్రగిరి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ పులివర్తి నాని బుధవారం పాకాల మండలంలో తెలుగుదేశం పార్టీకి చెందిన వారి ఇళ్లలో జరిగే పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. దామలచెరువు గ్రామపంచాయతీ మల్లప్ప గారి పల్లి కి చెందిన సుందర నాయుడు కుమారుడు జితేంద్ర వివాహం సందర్భంగా వారి ఇంటికి వెళ్లి పెళ్లి కుమారుడిని ఆశీర్వదించారు. అనంతరం కాకర్ల వారి పల్లె లో జరిగిన మాజీ ఎంపీటీసీ ఎస్ .ఎస్ నాయుడు తల్లి సుందరమ్మ కర్మ క్రియల కు హాజరయ్యి ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

వేర్వేరు రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

విశాలాంధ్ర - చిన్నగొట్టిగల్లు : భాకరాపేట కు చెందిన మోహిత్ (21) భాకరాపేట నుంచి ఎర్రవారిపాలెం కు ద్విచక్ర వాహనంలో వెళ్తుండగా దేందార్లపల్లి వద్ద ఎదురుగా వస్తున్న లారీ ఢీకొనడంతో తీవ్రంగా గాయాలయ్యాయి .108 అంబులెన్స్ లో తిరుపతి రుయా కు తరలించారు. అలాగే బాకరాపేట బస్టాండ్ లో రోడ్డు దాటుతున్న బాలుడిని ద్విచక్ర వాహనం ఢీకొనడంతో తీవ్ర గాయాలయ్యాయి.

ప్రజాప్రగతి ట్రస్ట్‌చే విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : ప్రజాప్రగతి ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి రూరల్ మండలం, ఓరందురు దళితవాడ ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ సంద ర్భంగా అడ్వకేట్ ఉదయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు గ్రామీణ ప్రాంతాల్లో నోట్ బుక్స్ పంపిణీ చేయడం వారి విద్యాభి వృద్ధికి ఎంతో తోడ్పడుతుందని, ఇలాంటి సేవలు అభినందనీయమని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి మాట్లా డుతూ పేద పిల్లలు స్వచ్ఛంద సేవా సంస్థల సేవా కార్యక్ర మాలు నిర్వహించడం ద్వారా ప్రతి ఒక్కరూ బాగా చదువుకుని ఉన్నత విద్య అభ్యసిస్తారని, వారికి సహకారంగా సహాయం చేయడం ఎంతో అభినందనీయమని తెలిపారు. ప్రజాప్రగతి ట్రస్ట్ కోఆర్డినేటర్ చంద్ర శేఖర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులకు విద్యాభివృద్ధికి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అనంతరం పాఠశాలలో విద్యార్థులకు వివిధ రంగాలలో డ్రాయింగ్ పోటీలు నిర్వ హించి విజేతలకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో విద్యా వాలంటీర్ మాధవి, ఉపాధ్యాయురాలు లీలావతి, తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు

అట్రాసిటీ కమిటీ సభ్యునికి సతీవియోగం

విశాలాంధ్ర - గూడూరు : తిరుపతి జిల్లా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు నన్నూరు వెంకట రమణయ్య సతీమణి బుధవారం తెల్లవారు జామున మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వరప్రసాద్ రావు చరవాణిలో వెంకటరమణయ్యను పరామర్శించారు. ఆయన సతీమణికి సంతాపం ప్రకటించారు. ఎమ్మెల్యే పిలుపుమేరకు గూడూరు రెండవ పట్టణం మాలవ్యా నగర్ సమీపంలో ఉన్న వెంకట రమణయ్య నివాసానికి చేరుకుని ఆయన సతీమణి భౌతిక దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వైసీపీ పార్టీ నాయకులు, జేసిఎస్ కన్వీనర్లు, సచివాలయ కన్వీనర్లు, మండల నాయకులు రమణయ్యని, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

పేదపిల్లలకు విద్యాసామగ్రి వితరణ

విశాలాంధ్ర - వరదయ్యపాలెం : దివంగత టైలర్ బలిజపా లెంకు చెందిన పి.వెంకటేశ్వర్లు 4 వ వర్ధంతి పురస్కరిం చుకుని సామాజి కసేవ చేపట్టిన తనయులు వరదయ్యపాలెం పంచాయతీ బలిజపా లెంకు చెందిన టైలర్ పి. వెంకటే శ్వర్లు 4 వ వర్ధంతిని పురస్కరించుకుని వారి తనయులు శంకరయ్య నరేష్, గోపి లు వరదయ్యపాలెం ఎంపీపీ స్కూల్, హరిజనవాడ ఎంపీపీ పాఠశాల, బలిజపాలెం ఎంపీపీ స్కూల్ విద్యార్థులకు విద్యా సామగ్రిని ఎంఈవో సరస్వతి చేతుల మీదుగా పంపిణీ చేశారు. తండ్రి జ్ఞాపకార్థంగా పేద పిల్లల విద్యాప్రగతికి సామాజికసేవ చేపట్టిన తనయులను గ్రామస్తులు అభినందించారు.

త్వరలో నియోజకవర్గ నోడల్ ఆఫీసర్లు నియామకం

----- మొబైల్ ఈవీఎంలతో అవగాహన సదస్సులు -----

విశాలాంధ్ర -చిత్తూరు: జిల్లాలో త్వరలో జరిగే ఎన్నికలను సజావు నిర్వహించడానికి ప్రతి నియోజకవర్గానికి ప్రత్యేక నోడల్ అధికారి నియామకానికి జిల్లా అధికారి యంత్రాంగం కసరత్తు చేపట్టింది. జిల్లాలోని ప్రతి నియోజకవర్గానికి ఎన్నికల వ్యవహారాన్ని పర్వేశించడానికి నోడల్ అధికారులను నియమించాలని ఎన్నికల సంఘం ఆదేశించింది. ఇప్పటికే జిల్లాలో ఎన్నికల వ్యవహారాన్ని పర్యవేక్షణ కోసం స్పెషల్ ఆఫీసర్ గా కోలా భాస్కర్ ను ఎన్నికల సంఘం నియమించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి నియోజకవర్గానికి ముగ్గురు చొప్పున అధికారులను ఎంపిక చేసి అందులో ఒకరిని నోడల్ అధికారిగా నియమించడానికి జిల్లా అధికార యంత్రం కసరత్తు చేపట్టింది. త్వరలోనే ప్రతి నియోజకవర్గానికి ఒక నోడల్ అధికారిని నియమించనున్నారు. వీరి ఆధ్వర్యంలో ప్రతి నియోజకవర్గంలోనూ ఎన్నికల సంబంధించి అన్ని కార్యక్రమాలు కొనసాగులున్నాయి. అలాగే ప్రజల్లో ఈవీఎంలపై అవగాహన కల్పించడానికి మొబైల్ ఈవీఎం వాహనాలను అందుబాటులోకి తీసుకురా నున్నారు. జిల్లాలో ప్రతి నియోజకవర్గానికి ఒక మొబైల్ ఈవిఎం వాహనాన్ని అందుబాటులో ఉంచనున్నారు. వచ్చే నెల ఒకటో తేదీ నుంచి ఈ మొబైల్ ఈవీఎం వాహ నాలు 50 రోజులు పాటు నియోజకవర్గ పరిధిలో సంచరిస్తూ ఎన్నికల సందర్భంగా ఈ వి ఏంల ద్వారా ఎలా ఓటు వేయాలి ఓటు వేసిన తర్వాత ఓటు సక్రంగా పడిందా లేదా అన్న విషయాన్ని నిర్ధారించుకునే అంశం పైన స్థానిక ప్రజలకు గ్రామాల్లో అవగాహన కల్పించనున్నారు. ఈ వాహనం నియోజకవర్గంలో 50 రోజులు పాటు సంచరిస్తూ ప్రజలకు ఓటింగ్ విధానం పై అవగాహన కల్పించే విధంగా చర్యలు చేపట్టారు . అలాగే జిల్లాలో ఎన్నికల సంబంధించి పోలింగ్ కేంద్రాల్లో మార్పు చేర్పులతో పాటు 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించే విధంగా అధికారులు ముమ్మరంగా చర్యలు చేపట్టారు. ఓటర్ల జాబితాలో తప్పులను సవరించడానికి యుద్ధ ప్రాతిపదికన అధికారులు కృషి చేస్తున్నారు. అలాగే ఇప్పటికే తయారైన ఓటర్ నమూనా జాబితా ను ప్రతి పోలింగ్ కేంద్రం లో అందుబాటులో ఉంచారు. ఒకవేళ ఎవరిదైనా ఓటరు జాబితాలో పేరు లేకపోతే తక్షణమే ఓటు హక్కు కల్పించడానికి బిఎల్ఓలకు స్పష్టమైన ఆదేశాలు జారీ అయ్యాయి. ఓటర్ల జాబితా పోలింగ్ కేంద్రాల్లో మార్పులు చేర్పులపై తరచూ అధికయంత్రంగం వివిధ రాజకీయ పార్టీల నేతలతో సైతం సమీక్షలు నిర్వహిస్తున్నారు. ఇందులో ఎలాంటి ఫిర్యాదులు వచ్చినా తక్షణమే స్పందించే విధంగా క్రింది స్థాయి సిబ్బందికి ఆదేశాలు జారీ చేస్తున్నారు. జిల్లాలో వచ్చేనెల మొదటి వారంలోగా ప్రతి నియోజకవర్గానికి ఎన్నికల వ్యవహారాలను పర్యవేక్షించే నోడల్ అధికార వ్యవస్థ అందుబాటులోకి రానున్నది .

జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం

విశాలాంధ్ర - సోమల: సోమల మండలం కందూరు గ్రామపం చాయతీ సచివాలయ పరిధీలో జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ కార్యక్రమం లో పార్టీ నాయకులు మాట్లాడుతూ కందూరు గ్రామ పంచాయతీ పరిధిలో నాలుగన్న సంవత్సరాల వైసీపీ ప్రభుత్వంలో రూ.36.75 కోట్లతో వివిధ సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి పనులు 48 కోట్లతో చేపట్టడం జరిగిందన్నారు. ఇంతటి అభివృద్ధి గత ప్రభుత్వాల్లో ఎనాడు జరగలేదని పంచాయతీ అభివృద్ధికి పెద్ద మొత్తంలో నగదు ఖర్చు చేసిన జగనన్నకు మళ్లీ అవకాశం కల్పిస్తూ మంత్రి పెద్దిరెడ్డి రామ చంద్రారెడ్డి నాయకత్వాన్ని మరింతగా బలోపేతం చేస్తూ అఖండ మెజారిటీ ఇవ్వాలి అని అన్నారు. ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతిని ధులు, సచివాలయం సిబ్బంది మరియు ప్రజలు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు విద్యార్థులు ముందుండాలి

విశాలాంధ్ర -చిత్తూరు: పర్యావరణ పరిరక్షణకు విద్యార్థులు ముందుం డాలని ఎంపీడీవో రాజశేఖర్ బాబు, హెచ్ఎం శ్రీవాణి అన్నారు. పులిచెర్ల మండలం కల్లూరు జెడ్పి ఉన్నత పాఠశా లలో బుధవారం నేషనల్ గ్రీన్ క్రాప్స్ గ్రీన్ మాస్టర్ వెంకట సిద్ధులు, డివిజనల్ కన్వీనర్ రాజేంద్ర ఆధ్వర్యంలో పచ్చదనం పర్యావరణపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు విద్యార్థి దశ నుంచి మొక్కలు నాటి వాటి సంరక్షణకు కృషి చేయాలని అప్పుడే పరిశుభ్రమైన గాలి అందు తుందన్నారు. అనంతరం మొక్కలు నాటారు. ఈ కార్యక్ర మంలో ఉపాధ్యాయులు వేణుగోపాల్ , ప్రకాష్,చలపతి, సంతోష్, చంద్రబాబు, ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ పాలనలోనే పేదల సంక్షేమం సాధ్యం

విశాలాంధ్ర -చిత్తూరు: వైసీపీ పాలనలోని పేదల సంక్షేమం సాధ్య మైందని ఎంపీపీ సురేంద్ర నాథ్ రెడ్డి అన్నారు. పులిచెర్ల మండలం గడ్డం వారి పల్లెలో బుధ వారం వైఏపీ నీడ్స్ జగన్ కార్యక్ర మానికి విశేష స్పం దన లభించింది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అందించిన సంక్షేమ పథకాలతో ప్రజల సంతోషాలతో ఉన్నారని, రానున్న ఎన్నికల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ రెడ్డికి పట్టం కట్టేందుకు ప్రజల సిద్ధంగా ఉన్నారని గుర్తు చేశారు.వైసిపి పార్టీ జెండాను ఆవిష్కరించి జై జగన్ ,జై జై జగన్ అంటూ నినాదాలు చేశారు. అనంతరం ప్రభు త్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాల అభివృ ద్ధిని ప్రజలకు వివ రించి గతంలో చంద్రబాబు నాయుడు చేసిన మోసపూరిత వాగ్దానా లను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రాశీ ప్రసాద్, వైసిపి జిల్లా ఉపాధ్యక్షుడు హేమ సుందర్ రెడ్డి, జేఏసీ కన్వీ నర్ మురవత్ భాష, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాగరాజ ప్రసాద్, వైసిపి నాయ కులు రెడ్డి ఈశ్వర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, విజయ భాస్కర్ రెడ్డి,గోవిందరెడ్డి, లోకనా థం,జంపాలరాజేష్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు గుంతలను ప్రభుత్వం బాగు చేయాలి

----- జనసేన ,టిడిపి నిరసన -----

విశాలాంధ్ర - ఐరాల: కాణిపాకం-తిరుపతి హైవే కనెక్టివిటీ రోడ్డు తిరువనం పల్లి మీదుగా ఉన్న రోడ్డులో గుంతలు ఎక్కువగా ఉండటం ప్రజలకు ఇబ్బందిగా ఉందని, దూర ప్రాంతాల నుండి అనేకమంది భక్తులు స్వామివారి దర్శనం కోసం వచ్చి ఇబ్బందులు పడుతున్నారని జనసేన-తెలుగుదేశం నాయకులు నిరసన తెలియజేశారు. ఈ రోడ్డును త్వరగా ప్రభు త్వం బాగు చేయాలని కోరారు. ఈ కార్యక్ర మంలో జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్ర సాద్, ప్రధాన కార్యదర్శి తులసి ప్రసాద్, పూతలపట్టు నియోజక వర్గం ఇన్చార్జ్ మురళీమోహన్, హెూల్ మేనేజ్మెంట్ అధ్యక్షులు గిరిధర్ నాయుడు, పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ శివప్రసాద్, మహిళా అధ్యక్షు రాలు లతా బాబు నాయుడు మరియు ఇరు పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆది కేశవ విజయవంతం కావాలి

విశాలాంధ్ర-చిత్తూరు: పులిచెర్ల మండలం కల్లూరికి చెందిన వ్యాపారవేత్త ఆరంగం వంశీకృష్ణ మిత్రుడు శ్రీకాంత్ దర్శకత్వం వహించిన ఆదికేశవ సినిమా విజయవంతం కావాలని కోరుతూ బుధవారం పూజలు చేశారు. కల్లూరు విరుపాక్షమ్మ ఆలయంలో సినిమా విజయవంతం కావాలని కోరుతూ ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో బొక్కసం విజయ్ కుమార్ , విక్రమ్ , రెడ్డిరూపేష్ పాల్గొన్నారు.

వివోఏలకు హెచ్ఆర్ పాలసీ అమలు చేయాలి

----- యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే ధనలక్ష్మి డిమాండ్ -----

విశాలాంధ్ర - ఐరాల: రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 27 వేలమంది వివోఏలకు హెచ్ఆర్ పాలసీ, కనీస వేతనాలు అమలు చేయాలని ఏపీ ఐకెపి వెలుగు యానిమేటర్ ఉద్యోగుల సంఘం(సిఐటియు) మూడు జిల్లాల సమావేశం కాణిపాకం లో జీను రాజశేఖర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే ధనలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అనేక సంవత్సరాలుగా పనిచేస్తున్న వివోఏలకు గతంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా నిర్లక్ష్య ధోరణి తో వ్యవహరిస్తూ ఉన్న వాళ్ళని తొలగించడానికి సర్కిలర్ 64 ను తీసుకొచ్చి మూడు సంవత్సరాల కాలం పరిమితి పెట్టడం దారుణం అన్నారు. రాష్ట్రంలో కోటి మంది మహిళలకు పొదుపు పై అవగాహన కల్పించి వారిని ఆర్థికంగా నిలదక్కుకోవడానికి అన్ని రకాల సహాయ సహకారాలు అందించడంతోపాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో కీలకపాత్ర పోషిస్తున్నారు. ఇలాంటి వివోఏ లను రాష్ట్ర ప్రభుత్వం రకరకాల అడ్డదారుల్లో తొలగించే ప్రయత్నం చేస్తున్నది. ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కుతూ చిత్తూరు జిల్లాలో వివోఏలపై రాజకీయ వేదింపులకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సంఘ సభ్యులు తీర్మానం లేకుండా ఇష్టారాజ్యంగా తొలగించే హక్కు ఎవరికీ లేదు అన్నారు. కానీ చిత్తూరు జిల్లాలో మాత్రం ఇష్టారాజ్యంగా తొలగిస్తున్న జిల్లా ఉన్నతాధికారులు ఏమాత్రం పట్టించుకోకపోవడం దురదృష్టకరం. రాష్ట్ర ప్రభుత్వం వివోఏలపై 64 సర్క్యార్లో భాగంగా జెండర్ విధానాన్ని తీసుకురావడం ఏమిటని ప్రశ్నించారు. సర్క్యులర్ ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు .గతంలో చేసిన పోరాటాల ఫలితంగా వేతనాలు కొద్దిగా పెరిగిన కనీస వేతనాలు అమలు కావడం లేదని వాటిని అమలు చేయాలని, హెచ్ఆర్ పాలసీ అమలు చేయాలని, గ్రూప్ ఇన్సూరెన్స్ అమలు చేయాలని, సంఘాల మెర్జింగ్ విధానాన్ని మానుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యలపై మరో పోరాటానికి రాష్ట్ర వ్యాప్తంగా సిద్ధమవుతున్నామని తెలిపారు. మండల స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు డిసెంబర్ 1 నుంచి కార్యక్రమాలు చేపడుతున్నామని ఈ కార్యక్రమాల్లో వివోఏలందరు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. యూనియన్ గౌరవాధ్యక్షుడు వాడ గంగరాజు మాట్లాడుతూ చిత్తూరు జిల్లాలో సోమల, ఎస్ఆర్ పురం, ఇతర మండలాల్లో సంఘాల సభ్యులు తీర్మానం లేకుండా ఇష్టారాజ్యంగా తొలగిస్తున్న ఏపిఎం లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. డిఆర్డిఏ పిడి విఓఏల సమస్యలపై జిల్లా సమన్వయ సమావేశం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు .ఈ సమస్యలు పరిష్కారం చేయకపోతే భవిష్యత్తులో పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సమావేశం లో రాష్ట్ర నాయకులు రెడ్డప్ప, కృష్ణమ్మ ,పరంజ్యోతి, చిత్తూరు జిల్లా కార్యదర్శి పి. నాగరాజు, అన్నమయ్య జిల్లా అధ్యక్షురాలు రాణి, తిరుపతి జిల్లా కార్యదర్శి నాగేశ్వరరావు మరియు నాయకులు శ్రీధర్ సుబ్రమణ్యం లతోపాటు అధిక సంఖ్యలో వివోఏలు పాల్గొన్నారు.

శ్రీ అభయ ఆంజనేయ స్వామిని దర్శించుకున్న ద్వారకనాథ్ రెడ్డి

విశాలాంధ్ర - పుంగనూరు: పట్టణ పరిధిలోని ఎన్ ఎస్ పేట సమీపాన ఉన్న శ్రీ అభయ ఆంజనేయ స్వామి ఆలయం 500 సంవత్సరాల చరిత్ర కలిగి ఉన్న ఈ ఆలయం శిథిలా వస్థ లో ఉండడంతో స్థానిక నాయకులు రాష్ట్ర మంత్రివర్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి దృష్టికి తీసుకొని వెళ్లడంతో ఆయన దేవాదాయ కమిషనర్ దృష్టికి తీసుకుని వెళ్లి ఆలయ పునర్ని ర్మాణానికి అవకాశం కల్పించడంతో దేవాదాయ శాఖ అధికారులు దాదాపు మూడు కోట్ల రూపాయలతో ఆలయ నిర్మాణం చేపట్టి పూర్తి కావడంతో బుధవారం రోజున ఆలయనీ తంబాలపల్లి శాసనసభ్యులు పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి సందర్శించి ప్రారంభించడం జరిగింది ఆలయ ప్రారంభంలో భాగంగా జరిగిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొని స్వామివారిని దర్శించు కుని తీర్థప్రసాదాలు స్వీకరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుంగనూరు తంబళ్లపల్లె నియోజకవర్గం ప్రజలు మా కుటుంబాన్ని ఎల్లవేళలా ఆశీర్వదిస్తు న్నారని అందువలనే ఈరోజు మేము పదవుల్లో కొనసాగుతున్నామన్నారు స్వామివారి ఆశీస్సులతో రెండు నియోజకవర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో సుభిక్షంగా జీవించడానికి శ్రీ అభయ ఆంజనేయ స్వామి ఆశీస్సులు నిండుగా ఉండాలని కోరుకుంటున్నాను అన్నారు ఈ కార్యక్రమంలో చిత్తూరు ఎంపీ రెడ్డప్ప పీకేఎం అభివృద్ధి కమిటీ చైర్మన్ వెంకట్ రెడ్డి యాదవ్ బోయకొండ చైర్మన్ నాగరాజు రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ అమర్నాథ్ రెడ్డి మండల ఎంపిపి భాస్కర్ రెడ్డి మున్సిపల్ చైర్మన్ హలీం భాష సచివాలయాల మండల కన్వీనర్ రాజశేఖర్ రెడ్డి మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ఆవాల అమరేంద్ర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆడుదాం- ఆంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం

విశాలాంధ్ర - కార్వేటి నగరం: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించ తలపెట్టిన ఆడుదాం - ఆంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని ఎంపీడీవో మోహన మురళీ పిలు పునిచ్చారు.. బుధవారం మండల పరిధిలోని డీఎం పురం, కొటార్వేడు,గోపిశెట్టిపల్లి అన్నూ రు. సచివాలయాల్లో ఆడుదాం ఆంధ్రసర్వేకార్యక్రమంపైఅవగాహనకల్పించడంజరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని అన్ని సచివాలయ పరిధిలోని గ్రామాల్లో ఆడుదాం –ఆంధ్ర కార్యక్రమంపై అవగాహన కల్పించి ఖోఖో, వాలీబాల్, క్రికెట్, బ్యాడ్మింటన్ క్రీడలపై ఆశక్తికలిగిన వారిని గుర్తించాలని సూచిం చారు. నేటి నుంచి క్రీడాకాలంకోసం సర్వేటి చేసి 26 నుండి ఆశక్తి కలిగిన క్రీడాకారులు ఆయా సచివాలయాల్లో రిజిస్ట్రేషన్లు చేసుకోవాలన్నారు. మండల స్థాయి క్రీడల్లో ప్రతిభ కనబ రిచిన వారిని నియోజకవర్గం స్థాయి. అలాగే జిల్లా స్థాయిలో పోటీలకు పంపడం జరుగు తుందన్నారు. క్రీడల్లో గెలుపొందిన వారికి రూ.10 వేల నుంచి రూ.50 వేల వరకు బహు మతి అందించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఎంఈవో-2 మనోజ్కుమార్, వ్యా యామ ఉపాధ్యాయులు రవి,మాండవ్య, తిరుమలరాజు, గీత, మురళీకృష్ణమరాజు, పలువురు పాల్గొన్నారు.

రోడ్డు బాగు చేయండి

విశాలాంధ్ర – బుచ్చినాయుడు కండ్రిగ : జగనన్న పరిపాలనలో రోడ్ల దుస్థితి దయనే స్థితికి చేరుకుని వరి నాట్లు నాటవలసిన దుస్థితి ఏర్పడిందని తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షుడు మామిళ్ళపల్లి సుధాకర్ నాయుడు విమర్శించారు, మండలంలోని జంబుగోళం రోడ్డు, పై బుధవారం తెలుగుదేశం నాయకులు వరి నాటు నాటారు, జంబు గోళం, చిన్నయగుంట, పూసలపల్లి, గ్రామాలకు వెళ్లి రోడ్డు అడుగడుగునా గుంతల ఏర్పడి వాహనదారులకు తీవ్ర ఇబ్బంది కలుగుతున్నదని తెలుగుదేశం పార్టీ నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టారు మండల పార్టీ నాయకుడు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలకు వెళ్ళే రహదారులు చిన్న భిన్నంగా ఉండడంతో నేటి పాలకులు పట్టించుకోకపోవడం దారుణమన్నారు,చిన్నయగుంట ఇసుక రిచ్ సత్యవేడు ఎ్ ఎమ్మెల్యే ఆదిమూలం వారి అనుచరులు ఇసుక రీచి ను యదేచ్చగా ఈ రహదారి నుండి టిప్పర్లు లారీలతో, ఇసుకను తమిళనాడుకు తరలించడం జరిగిందన్నారు, గ్రామాలకు వెళ్లే రోడ్డు పొడై గుంతలు ఏర్పడి బాయిలు తలపించే విధంగా ఉన్నాయన్నారు, సుమారు ఏడు కిలోమీటర్లు రోడ్డు ధ్వంసమైపోయింది. దీనికి కారణం ఎమ్మెల్యే వారి అనుచరులే వారి ప్రభుత్వం ఏర్పడి ఐదు సంవత్సరాల పూర్తి కావస్తున్న గుంటలకు తగ్గడం మట్టి వేయకపోవడం నిర్లక్ష్య వైఖరికి ఇదిసాదృశ్యం అన్నారు,అంతేకాకుండా పూసలపల్లి నుంచి తహసగర్ రోడ్డు తెలుగుదేశం ప్రభుత్వంలో ఒక కోటి 32 లక్షలు మంజూరైనది దానికి సంబంధించిన టెండర్లు వైసిపి మంత్రిలు ఎక్సెస్ నిధులతో టెండరు తీసుకున్నారు కానీ నాలుగున్నర సంవత్సరమైనా పనిచే యకుండా ఆపివేసి యున్నారు కనుక ఇప్పటికైనా మంజూరైన రోడ్డు పనిని పూర్తిచేయాలని, గుంతలను పూడ్చాలని తెలుగుదేశం జనసేన పార్టీ తరపున డిమాండ్ చేశారు,

కోడిగుడ్డు అడిగినందుకు
చిన్నారి ఒంటిపై వేడినీళ్లు
కృష్ణాపురం అంగన్వాడీ కేంద్రంలో ఆయా దాష్టీకం.. .టీచర్.. ఆయాలకు మెమోలు...

విశాలాంధ్ర - వి.కోట: కోడిగుడ్డు అడిగినందుకు చిన్నారి పై ఓ ఆయా వేడినీళ్లు పోసింది. అనంతరం తాను పొల్పడిన చేష్టలను గుర్తించి అంగన్వాడీ టీచర్ కు తెలియజేసింది. అయితే ఆ విద్యార్థి కాలిన గాయం ముందే ఉందని ఆయా, అంగన్వాడీ టీచర్లు బుకాయించసాగారు. సిడిపీవో విచారణ లో తప్పు బయట పడటంతో ఆయాలకు టీచర్ కు మెమోలు అందజేశారు. పూర్తి వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని కృష్ణాపురం పంచాయతీ లోని అంగన్వాడీ కేంద్రంలో శ్యామల అనే టీచర్ తో పాటు గాయత్రి అనే ఆయా పనిచేస్తుంటారు. అయితే స్థానికురాలే అయినా శ్యామల సమయానికి అంగన్వాడీ కేంద్రానికి చేరుకునేదికాదని స్థానికులు తెలిపారు. పిల్లలకు ఆయానే వండి వడ్డించలేదని తెలిపారు. బుధవారం రఫీక్ కుమారుడు రియాన్ (3) అంగన్వాడీ కేంద్రానికి రోజులాగే వెళ్లాడు. ప్రభుత్వం పిల్లలకు అందించే పౌష్టికాహారంలో భాగంగా మెనూ ప్రకారం అందించాల్సిన కోడి గుడ్డు వడ్డించే క్రమంలో కోడిగుడ్డు అడిగిన రియాన్ అనే చిన్నారిపై ఆయా గాయత్రి వేడినీళ్లు పోసింది. ఛాతీ భాగంలో చర్మం కాలిపోవ డంతో వెంటనే తనే పౌడర్ రాసి టీచర్ సమా చారం అందించింది. విషయం తెలుసుకున్న చిన్నారి తల్లిదం డ్రులు ఘటనపై ప్రశ్నించగా ఆచిన్నారి ఇంటినుండే గాయంతో వచ్చాడని ఎదురుతిరిగారు. కాలిన గాయాలతో ప్రభుత్వ ఆసుపత్రికి చిన్నారి రియాన్ను తీసుకొచ్చిన విషయం తెలుసుకున్న బైరెడ్డిపల్లి సిడిపీవో మాధవీలత స్థానిక సర్పంచ్ రమేష్, గ్రామస్తుల సమక్షంలో విచారణ చేపట్టి అంగన్వాడీ ఆయా గాత్రితో పాటు టీచర్ శ్యామలకు మెమోలు అందజేశారు.

బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ
మాజీ జెడ్పిటిసి పేటనాయుడు

విశాలాంధ్ర– గుడుపల్లి: గుడిపల్లి మండల పరిధిలోని ఓ యన్ కొత్తూరు గ్రామపంచాయతీలో మాజీ జెడ్పిటిసి బెటప్ప నాయుడు ఆధ్వర్యంలో బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ పరిధిలోని అన్ని గ్రామాలలో ఎక్కడికి వెళ్లినా కుప్పం ముద్దుబిడ్డ శ్రీ నారా చంద్రబాబు నాయుడు చేసిన అభివృద్ధి కనబడు తుందని గత నాలుగున్నర సంవత్సరాల నుండి వైయస్సార్ పార్టీ ఎలాంటి అభివృద్ధి చేయలేదని ప్రజలే నిర్మొహమాటంగా చెబుతు న్నారని ఆయన తెలిపారు. పంచాయతీ పరిధిలోని ప్రతి ఇంటికి వెళ్లి ఈ ప్రభుత్వ పాలనలో ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకుంటూ బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ లోని సూపర్ సిక్స్ పథకాలను మహిళలకు వివరిస్తూ ప్రతి గడపగడపకు తిరుగుతూ రాబోయేది తెలుగుదేశం పార్టీనే అన్ని ఆయన తెలిపారు. ఈ కార్యక్ర మంలోతెలుగుదేశం పార్టీ నాయకులుకార్యకర్తలు పాల్గొన్నారు

ప్రధానోపాధ్యాయులకు శిక్షణా కార్యక్రమం

విశాలాంధ్ర – పలమనేరు : మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల హెడ్ 8మాస్టర్స్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కు అన్యువల్ వర్క్ ప్లాన్ అండ్ బడ్జెట్ 2024–25 పై ప్రభుత్వ జూనియర్ కాలేజ్ నందు శిక్షణా కార్యక్రమం జరిగింది. ఈ శిక్షణలో భాగంగా 2024–25 సంవత్సరానికి పాఠశాలలకు, కళాశాలకు కావలసిన మౌలిక వసతులు, తరగతి గదులు, ప్రహరీ గోడలు, వంట గదులు, మరుగు దొడ్లు, మంచినీటి సదుపాయం, ఫర్నిచర్, వంటి సదుపాయాలకు కావలసిన బడ్జెట్ టీచర్స్ కు ట్రైనింగ్ కు కావలసిన బడ్జెట్ ను పాఠశాల స్థాయి లో పేరెంట్స్ కమిటీతో సమావేశం ఏర్పాటు చేసుకొని ప్రిపేర్ చేసి హాబిటేషన్ ప్లాన్ స్కూల్ డెవలప్మెంట్ ప్లాన్ ను రూపొందించి మండలానికి ఈ నెల 25 వ తారీకు లోపల చేర్చవలెను. మండలంలోని అన్ని పాఠశాలల డేటా ను క్రోడీకరించి మండల విద్యా ప్రణాళిక ను ప్రిపేర్ చేసి మండల బడ్జెట్ ను జిల్లా స్థాయి కు పంపించడం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు పి. లీలా రాణి, బాల సుందరం అన్ని పాఠశాలల హెడ్ మాస్టర్స్, జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్, ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

అదుపుతప్పి బోల్తా పడ్డ బొలెరో వాహనం

విశాలాంధ్ర - సోమల: సోమల మండలం సూర య్యగారిపల్లి సమీపం లో పుంగనూరు నుంచి కల్లూరుకి సరుకులతో వెళుతున్న బొలెరో పికప్ వాహనం అదుపుతప్పి బోల్తా పడింది. ఈ వాహనం లో ప్రయాణిస్తున్న ముగ్గురు గాయపడ్డారు. ప్రమాదం తెలుసుకొన్న స్థానికులు వచ్చి గాయపడ్డ వారిని పీలేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

కుల గణన శిక్షణ కార్యక్రమం

విశాలాంధ్ర – సోమల : సోమల మండలం లోని పెద్ద ఉప్పర పల్లి గ్రామ సచివాలయం నందు మండల రెవిన్యూ అధికారి శ్యాంప్రసాద్రెడ్డి కులగణన గురించి గ్రామ వాలంటీర్స్ కి శిక్షణ ఇవ్వడంజరిగింది.ఈకార్యక్రమంలో డిప్యూటీ తహశీ ల్దార్ రామ్మూర్తి, సర్పంచ్ భారతి గణపతి, ఎం పి టి సి రజి యా జిలానీ, మండల కన్వీనర్ గంగాధరం, పంచాయతి సెక్ర టరీ మసుదబేగం,సచివాలయంసిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

జగనన్న కాలనీ కబ్జాపై విచారణ చేపట్టాలి

విశాలాంధ్ర–వెదురుకుప్పం:మండలంలోని టికేయం పురం పంచాయితీ పరిధిలో ని టీఆర్ పురం జగనన్న కాలనీ లో అర్హులైన పేదలకు కేటాయించాల్సిన ఇంటి స్థలాలు కబ్జా కు గురవుతున్నాయని,ఈ విషయంలో రెవెన్యూ అధికారులు మీనమేషాలు లెక్కేస్తున్నారని బుధవారం జనసేన,టిడిపి స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు.అధికారుల తీరుపై నినాదాలు చేశారు.ఈ సందర్భంగా జనసేన ఇంచార్జి పొన్నా యుగుందర్ మాట్లాడుతూ.. టీఆర్ పురం లో జగనన్న స్థలం కబ్జాకు గురవుతోందని స్థానికులు జిల్లా అధికారులకు ఫిర్యాదులు చేసినా నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. గతంలో 21 మందికి స్థలాలు కేటాయించగా,మరో 17 మంది అర్హులకు స్థలం వున్నా కూడా కేటాయించకుండా గ్రామంలో గొడవలకు రెవెన్యూ ఊతమిస్తున్నారని మండిపడ్డారు. ఈ క్రమంలో క్లస్టర్ ఇంచార్జి మోహన్ మురళి మాట్లాడుతూ..కబ్జా కు గురవుతున్న కాలనీ స్థలాన్ని అర్హులకు కేటాయించకపోతే ఆందోళనలు ఉధృతం చేస్తామని తెలిపారు. అనంతరం డిప్యూటీ తహసిల్దార్ కోమల కల్పించుకుని జగనన్న కాలనీ స్థలంలో ఎవరూ ప్రవేశం చకూడదని సూచిక బోర్డులు పెడతామని తెలిపారు.దీంతో నిరసన విరమించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సాంస్కృతిక విభాగం ప్రధాన కార్యదర్శి ముని చంద్రారెడ్డి,క్లస్టర్ ఇంచార్జి చెంగల్రాయ రెడ్డి,మోహన్ రెడ్డి,బాధితులు పాల్గొన్నారు.

రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే మరల జగనన్న రావాలి

విశాలాంధ్ర – పుంగనూరు: మండలంలోని అడివినాతగుంట గ్రామంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని మండల సచివాలయ కన్వీనర్ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం రోజున ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పి కే యం అభివృద్ధి కమిటీ చైర్మన్ వెంకట్ రెడ్డి యాదవ్ బోయకొండ చైర్మన్ నాగరాజు రెడ్డి మండల ఎంపీపీ భాస్కర్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ అమర్నాథ్ రెడ్డి జెడ్పిటిసి జ్ఞాన ప్రసన్న చంద్రారెడ్డి యాదవ్ వైస్ ఎంపీపీ కొమ్మురి రమణ పాల్గొన్నారు ఈ సందర్భంగా వెంకట్ రెడ్డి యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో పరిపాలన అంతా ప్రజల వద్ద జరుగుతున్నది అన్నారు ప్రజా పాలన దిశగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముందుకు వెళుతూ అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను రాష్ట్రంలో అమలు చేయడం జరిగిందన్నారు రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగులకు 4 లక్షల మందికి సచివాలయం వ్యవస్థ ద్వారా ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందన్నారు అంతేగాక గ్రామాల్లో ఉన్న నిరుపేదలకు ఇల్లు లేని వారందరికీ ఇల్లు స్థలంతో పాటు ఇల్లు నిర్మించడం జరిగిం దన్నారు అంతే గాక గ్రామాల్లో వాలంటీర్ వ్యవస్థను తీసు కుని వచ్చి వారి ద్వారా ప్రభుత్వ సేవలను ఎల్లప్పుడూ అందించడం జరిగిందన్నారు ప్రజా అవసరాలను గుర్తించి వారి ద్వారా ఎప్పటికప్పుడు పరిష్కారం చేయడం జరిగిందని వీటితోపాటు గ్రామాల్లోని రైతులు అవసరమైన అన్ని రకాల ఎరువులు మందులు విత్తనాలు అందించడానికి రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు ఇలా ప్రజలకు అవసరమైన అన్నిటిని అందిస్తున్న వైయస్సార్ పార్టీ ప్రభుత్వానికి అలాగే మన నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్న రాష్ట్ర మంత్రివర్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డికి ప్రజలంతా రాబోయే 2024 ఎన్నికల్లో ప్రజలంతా అండగా ఉండాలని కోరారు ఈ కార్యక్రమంలో వైసీపీ నేతలు అధికారులు సచివాలయ ఉద్యోగులు వాలంటీర్లు గ్రామస్తులు పాల్గొన్నారు.

పారదర్శకంగా ఇంజినీరింగ్ పోస్టుల నియామక ప్రక్రియ

దళారీల మాటలు నమ్మి అభ్యర్థులు మోసపోవద్దు - నవంబర్ 23న శ్రీ శ్రీనివాస దివ్యానుగ్రహ హోమం ప్రారంభం

- టీటీడీ ఛైర్మన్ శ్రీ భూమన కరుణాకర్ రెడ్డి

విశాలాంధ్ర - తిరుపతి : టీటీడీలో భర్తీ చేయబో తున్న ఇంజినీరింగ్ పోస్టుల నియామక ప్రక్రియ ఎలాంటి సిఫారసులకు తావు లేకుండా పూర్తి పారదర్శకంగా జరుగుతోందని టీటీడీ ఛైర్మన్ శ్రీ భూమన కరుణాకర్ రెడ్డి తెలిపారు. బుధవారం తిరుపతిలోని శ్రీ పద్మావతి విశ్రాంతి భవనంలో ఛైర్మన్, ఈవో శ్రీ ఎవి.ధర్మారెడ్డితో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ, టీటీడీ ఇంజినీరింగ్ విభాగంలో 60 పోస్టులు భర్తీ చేసేందుకు టీటీడీ బోర్డు నిర్ణయం తీసుకుందన్నారు.ఇందులో ఛైర్మన్ కు, బోర్డు సభ్యులకు, అధికారులకు ఎలాంటి ప్రమేయం ఉండదన్నారు. దళారుల మాటలు నమ్మి మోసపోవద్దని అభ్యర్థులను కోరారు. చెన్నై ఐఐటి ఆధ్వర్యంలో పూర్తి పారదర్శకంగా మెరిట్ ప్రాతిపదికన ఈ నియామకాలు జరుగుతాయని వివరించారు. త్వరలో నోటిఫికేషన్ ఇవ్వబోతున్న ఉద్యోగాల నియామక ప్రక్రియ కూడా ఇదే తరహాలో పూర్తి పారదర్శకంగా మెరిట్ ఆధారంగానే నిర్వహిస్తామని ఆయన తెలిపారు.

నవంబర్ 23న శ్రీ శ్రీనివాస దివ్యానుగ్రహ హోమం ప్రారంభం: అలిపిరిలోని సప్త గో ప్రదక్షిణ మందిరంలో నవంబర్ 23వ తేదీ ఉదయం 9 గంటలకు శ్రీ శ్రీనివాస దివ్యానుగ్రహ హోమాన్ని టీటీడీ ప్రారంభించనున్నట్లు ఛైర్మన్ శ్రీ భూమన కరుణాకర్ రెడ్డి తెలిపారు. గురువారం ఉదయం నుండి నిరంతరా యంగా శ్రీవారి పాదాల వద్ద ప్రతి రోజు ఈ హోమం నిర్వహిస్తారన్నారు. పెళ్లిరోజు, పుట్టిన రోజు , ఇతర విశేష రోజుల సందర్భంగా భక్తులు ఎవరైనా ఇక్కడికి వచ్చి హోమం చేసుకోవచ్చని తెలిపారు. రూ. 1000/- చెల్లించి గృహస్తులు ఇద్దరు ఈ హోమంలో పాల్గొనవచ్చని చెప్పారు. ప్రస్తుతానికి ఆఫ్ లైన్ లో 50, ఆన్ లైన్ లో 50 టికెట్లు ఇస్తున్నామని , శాశ్వత భవన నిర్మాణం పూర్తయ్యాక స్లాట్ ల విధానంలో టికెట్ల సంఖ్య పెంచుతామని చెప్పారు . శ్రీ వేంకటేశ్వర స్వామి వారు భక్తులకు అందిస్తున్న ఆశీస్సులుగా ఈ హోమాన్ని చూడాలన్నారు . ప్రతిరోజు ఉదయం 9 నుండి 11 గంటల వరకు ఎస్వీ వేద విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో ఈ హోమ కార్యక్రమాలు నిర్వహిస్తారని తెలియజేశారు.

వేద విశ్వవిద్యాలయం నుండి ఊరేగింపు :హోమ ప్రాశస్త్యాన్ని తెలిపేందుకు వేద విద్యార్థులు, అధ్యాపకులు, కళా బృందాలతో వేద విశ్వవిద్యాలయం నుండి గురువారం ఉదయం 7 గంటలకు ఊరేగింపుగా సప్త గో ప్రదక్షిణ మందిరంకు చేరుకుంటారని వివరించారు. ఈ సమావేశంలో జేఈవోలు శ్రీమతి సదా భార్గవి, శ్రీ వీరబ్రహ్మం, ఇతర అధికారులు పాల్గొన్నారు.

శ్రీసిటీని సందర్శించిన ఏపీఎస్ఆర్టీసీ ఎండీ

విశాలాంధ్ర - వరదయ్యపాలెం: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఏపీఎస్ఆర్టీసీ) వైస్ ఛైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ సీహెచ్ ద్వారకా తిరుమలరావు బుధవారం శ్రీసిటీని సందర్శించారు. శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి ఆయనకు సాదర స్వాగతం పలికి, పారిశ్రామిక నగరం ప్రగతి, ప్రత్యేకతలను వివరించారు.సమీపంలోని పట్టణాలు, గ్రామాలను కలిపే ప్రజా రవాణా సదుపాయం లేకపోవడం వల్ల ఉద్యోగులు, విద్యార్థులు, సాధారణ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చర్చల సందర్భంగా డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి ఆర్టీసీ ఎండీకి వివరించారు. సత్యవేడు-శ్రీసిటీ, సూళ్లూరుపేట-శ్రీసిటీ, శ్రీకాళహస్తి-శ్రీసిటీ, తడ-శ్రీసిటీల మధ్య ఆర్టీసీ బస్సు సర్వీసులను అమలు చేసే అవకాశాలను పరిశీలించాలని, పారిశ్రామిక హబ్‌లోని ప్రధాన ప్రాంతాలను కలుపుతూ జనరల్ షిఫ్ట్ వేళలకు అనుగుణంగా సర్వీసులు ఉండేలా చూడాలని సూచించారు. ఎక్కువ మంది ప్రయాణికులకు అత్యంత అనుకూలమైన మార్గాలు, వేళలను వివరించే వినతిపత్రాన్ని అందచేశారు. దీనిపై ఏపీఎస్ఆర్టీసీ ఎండీ స్పందిస్తూ, పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామన్నారు. చర్చల అనంతరం ఆయన శ్రీసిటీ పరిసరాలను సందర్శించారు. ఈ సందర్శనలో ఆర్టీసీ ఎండీతో పాటు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కెవిఎస్ బ్రహ్మానంద రెడ్డి, తిరుపతి రీజినల్, డివిజనల్ మేనేజర్లు, శ్రీ కాళహస్తి, సూళ్లూరుపేట, సత్యవేడు డిపో మేనేజర్లు పాల్గొన్నారు.

---- పార్వేటి మండపం పునరుద్ధరణపై ----

మంత్రాలయ పీఠాధిపతి ప్రశంసలు

విశాలాంధ్ర - తిరుమల : భక్తుల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని శిథిలావస్థలో ఉన్న పార్వేటి మండపాన్ని పునర్నిర్మించి పూర్వవైభవాన్ని తీసుకు వచ్చిన టీటీడీని మంత్రాలయ పీఠాధిపతి శ్రీ సుబుదేంద్ర తీర్థ స్వామి కొనియాడారు. పద కవితా పితామహుడు శ్రీ తాళ్ల పాక అన్నమాచార్యుల కాలంలో నిర్మించిన శతాబ్దాల నాటి మండపాన్ని బుధవారం ఆయన సందర్శించారు. అనంతరం స్వామీజీ మీడియాతో మాట్లాడుతూ,పార్వేటి మండపం పునరుద్ధరణపై విమర్శలు వచ్చిన నేపథ్యంలో స్వయంగా పరిశీలించాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. మండపాన్ని చూడగానే కొత్త ప్రపంచాని చూసిన భావన కలిగింద న్నారు.జీర్ణోద్ధారణ చేసిన మండపంపై విమర్శలు చెయ్యడం సబబు కాదన్నారు. మంత్రాలయంలో కూడా 400 సంవ త్సరాల క్రితం నిర్మించిన మండపాలను కూడా పున:రుద్ధరణ చేశామన్నారు. టీటీడీలో జరిగే అభివృద్ధి పనులపై విమర్శలు చేయడంతగదు అన్నారు.మండపాన్ని చూడగానే ఆధ్యాత్మిక వైభవం గుర్తుకు వచ్చిందని, భక్తుల సౌకర్యార్థం టీటీడీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను, పాలకమండలిని, ఈవో ఎవి ధర్మారెడ్డిని స్వామీజీ అభినందించి ప్రశంసించారు.

కుల గణనపై శిక్షణ

విశాలాంధ్ర-తొట్టంబేడు: రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు తొట్టంబేడు మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో బుధవారం కుల గణనపై శిక్షణ ఇచ్చారు. కేవీబీపురం ఎంపీడీవో రామ చంద్ర ఆధ్వర్యంలో ఈ శిక్షణ జరిగింది. ఈ కార్యక్రమంలో తొట్టంబేడు ఎంపీడీవో కే.సురేష్ బాబు, ఎంఈవో భారతి, వ్యవసాయ అధికారి సురేంద్రరెడ్డి, ఏపీవో సుజాత తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి అథ్లెటిక్స్‌లో విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: జాతీయ స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో శ్రీకాళహస్తి విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరి చారు. శ్రీకాళహస్తి మండలం కాపు గున్నేరి పంచాయ తీలో ఉన్న కోకోకోలా బ్రాంచ్ మేనేజర్ రాజ్ కుమార్, తులసీ బృంద దంపతుల కుమార్తె ఆర్.తనిష్క పట్టణం లోని ఓ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో 8వ తరగతి చదువుతూ రన్నింగ్ రేస్ లో సాధన చేసింది. స్నేహితులు ఆర్.అదితి, ఆర్. చరణి, కె.శాతర్వతో కలిసి ఈనెల 7న చత్తీస్ ఘడ్ లో నిర్వహించిన జాతీయ స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో అండర్ - 14 విభాగంలో 100 మీటర్ల రిలే పరుగు పందెంలో పాల్గొని విజేతలుగా నిలిచారు. దీంతో ప్రతిష్టాత్మక కాంస్య పతకాలు సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల యాజ మాన్యం తోపాటు ఉపాధ్యాయులు, శ్రేయోభిలాషుల వారిని అభినందించారు.

రేపు శ్రీవారి ఆలయంలో కైశికద్వాదశి ఆస్థానం

విశాలాంధ్ర - తిరుమల : కైశిక ద్వాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని నవంబరు 24వ తేదీన శుక్రవారం శ్రీవారి ఆలయంలో సాలకట్ల కైశిక ద్వాదశి ఆస్థానం జరుగనుంది. ఈ ఉత్సవ నేపథ్యంలో స్వామివారికి ప్రాతఃకాలంలో నిర్వహించే సుప్రభాతం, తోమాల, అర్చన సేవలను ఏకాంతంగా నిర్వహిస్తారు.వేంకటతురైవార్, స్నపనబేరంగా పిలిచే ఉగ్రశ్రీనివాసమూర్తిని శ్రీదేవి భూదేవి సమేతంగా ఒక్క కైశిక ద్వాదశి రోజు మాత్రమే సూర్యోదయానికి ముందు, తెల్లవారుజామున 4.45 నుండి 5.45 గంటల లోపు తిరుమాడ వీధులలో ఊరేగిస్తారు. అనంతరం ఆలయం లోపల ఉదయం 6 నుండి ఉదయం 7.30 గంటల వరకు కైశికద్వాదశి ఆస్థానాన్ని పురాణపారాయణం ద్వారా ఘనంగా నిర్వహిస్తారు. పురాణాల ప్రకారం కైశిక ద్వాదశిని ప్రబోధోత్సవం అని, ఉత్థాన ద్వాదశి అని కూడా వ్యవహరిస్తారు. వివిధ గ్రంథాల్లో పేర్కొన్న విధంగా స్థితికారుడైన శ్రీమహావిష్ణువు మేల్కొల్పే పర్వదినాన్ని కైశికద్వాదశిగా వ్యవహరిస్తారు. శ్రీమహావిష్ణువు ఆషాఢశుక్ల ఏకాదశినాడు గాఢ నిద్రలోకి వెళ్లారు. కైశికద్వాదశినాడు ఆయన్ను మేలుకొల్పడం రివాజు. సాక్షాత్తు శ్రీ మహావిష్ణువు స్వరూపంగా భావించే కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీవేంకటేశ్వరస్వామి కొలువైవున్న శ్రీవారి ఆలయంలో కైశికద్వాదశి మహోత్సవాన్ని ప్రతిఏటా టీటీడీ ఘనంగా నిర్వహిస్తుంది.

రేపు తిరుమలలో చక్రతీర్థ ముక్కోటి

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్ : తిరుమ లలో జరిగే అత్యంత ప్రముఖమైన ఉత్సవాలలో ఒక్కటైన చక్రతీర్థ ముక్కో టి నవంబరు 24న శుక్రవారం జరుగనుంది. పౌరాణిక నేపథ్యంలో తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి వెలసివున్న శేషగి రులపై దక్షిణభాగంలో మహా పవిత్రతీర్థమైన చక్రతీర్థం ఉంది. చక్రతీర్థ ముక్కోటి నాడు ఉదయం 9 గంటలకు అర్చ కులు, పరిచారకులు మంగళవా యిద్యాలతో ఆలయం నుండి ప్రదక్షి ణంగా చక్రతీర్థానికి వెళతారు. చక్రతీర్థంలో వెలసివున్న శ్రీ చక్రత్తాళ్వారు వారికి, శ్రీ నరసిం హస్వా మివారికి, శ్రీ ఆంజనేయ స్వామివారికి అభిషేకం, పుష్పాలం కారం, పూజలు చేస్తారు. అనంతరం హారతి నివేదించి తిరిగి శ్రీవారి ఆలయా నికి చేరుకుంటారు. స్కంద పురాణం ప్రకారం పద్మనాభ మహర్షి చక్రతీర్థంలో 12 సంవత్సరాలు తపస్సు చేశారు. అం దుకు సంతసించి శంఖచక్రగదాభూషితుడైన శ్రీ మహావిష్ణువు ప్రత్యక్షమై కల్పాంతం వరకు తనకు పూజలు చేయాలని చెప్పి అంతర్థానమయ్యారు. స్వామి ఆజ్ఞానుసారం పద్మనాభ మహర్షి చక్రతీర్థంలో తపస్సు చేశారు. అయితే ఒకనాడు ఓ రాక్షసుడు అతనిని భక్షించ దానికి రాగా మహర్షి తిరిగి స్వామి వారిని ప్రార్థించారు. అప్పుడు స్వామి తన చక్రాయుధాన్ని పంపి ఆ రాక్షసుని సంహరించారు. ఆ సుదర్శన చక్రాన్ని ఆ ప్రాంతంలోనే ఉంచి భక్తులకు రక్షణ కల్పిం చాల్సిందిగా స్వామివారిని మహర్షి కోరారు. భక్తవల్లభుడైన స్వామివారు తన సుదర్శన చక్రాన్ని ఆ ప్రాంతంలోనే ఉండేలా ఆజ్ఞాపిం చడంతో ఈ తీర్థం చక్రతీర్థంగా ప్రసిద్ధిగాంచింది. వరాహ పురాణ నేపథ్యంలో తిరుమలలోని శేషగిరులలో వెలసి వున్న 66 కోట్ల తీర్థాలలో అత్యంత ముఖ్య మైనవిగా ఉన్న సప్త తీర్థాలలో చక్ర తీర్థం ప్రముఖ తీర్థంగా వెలుగొందుతోంది.

ఆటో రవాణా రంగ రక్షణకై ఏఐటియుసి తిరుపతి జిల్లా ప్రధాన మహాసభలో

చర్చిద్దాం రండి కదలండి : రాధాకృష్ణ

విశాలాంధ్ర - తిరుపతి : ఆటో వర్కర్స్ యూనియన్ తిరుపతి నగర సమావేశం సురేష్ అధ్యక్షతన బైరాగి పట్టెడ లో ఏఐటియుసి జిల్లా కార్యాలయం వద్ద జరిగింది ,ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఏఐటియూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ హాజరై ప్రసంగించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రవాణా రంగం ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై ఏఐటియూసీ జిల్లా మహాసభలో చర్చించడం జరుగుతుందని ఈ చలానాల రద్దుకై రవాణా రంగంలో నూతన చట్టాల రద్దుకై ఆటో రంగా కార్మికులకు భవన నిర్మాణ కార్మికుల తరహాలో సంక్షేమ బోర్డు సాధనకై పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అందులో ఆటో రంగ కార్మికుల పెద్ద ఎత్తున కదలి రావాలి అని ఈ సమస్యలన్నిటిపై ఏఐటియుసి జిల్లా ప్రథమ మహాసభలు డిసెంబర్ 17,18,19 తేదీల్లో మూడు రోజులపాటు జరగనున్నాయని ఈ మహాసభలలో రవాణా రంగ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించడం జరుగు తుందని ఆయన అన్నారు ఇంకా ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నగర ప్రధాన కార్యదర్శి ఎన్.డి.రవి ఆటో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి శివ ఏఐటి యుసి నగర అధ్యక్షులు కే.వై.రాజా. యూనియన్ నగర ప్రధాన కార్యదర్శి వెంకటేష్ అధ్యక్షులు సురేష్ నాయకులు ఏపీ బాల పూర్ణచంద్ర ప్రమీల పార్వతి బాబు మరియు ఆటో కార్మికులు పాల్గొన్నారు